ఉత్తమమైన రకము! జాగ్రత!!
విప్పు పెట్టెలు
మంచికమిషనుతో "స్టాండర్డు" మరియు "కాగ" బ్రాండు విప్పు పెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొండి ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు
SOUTHERN INDIA MATCHES MFG. CO., (Regd.) CLOSEPET.

ఆంధ్రపత్రిక

317009

మదరాసు కేసులు 1947-48
జనవరి మీటింగు
31-1-48 శనివారము
క్లబ్ కప్

The Andhra Patrika, Madras. } Regd No. M. 1118. Vol. 34 No. 275 TUESDAY 27th JANUARY 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

"పరస్పరాంగీకారంతో భాషాప్రయుక్తరాష్ట్ర విభజన జరగాలి"

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

కాంగ్రెసుసభానియమావళి సంస్కరణములు

ఢిల్లీ, జనవరి 25: కాంగ్రెస్ వర్కింగు కమిటీ నేటి సాయంకాలం ఢిల్లీలో రెండున్నర గంటలసేపు సమావేశమై తిరిగి రేపు సాయంకాలము 2 గంటలకు సమావేశమగుటకు వాయిదా వేయబడెను. నేటి సమావేశమునకు గాంధిమహాత్ముడు హాజరయ్యెను. ఇండియాప్రభుత్వ కార్మిక శాఖామంత్రి జగ్జీవన్ రాంగారు ప్రత్యేకంగా ఆహ్వానింపబడి విచ్చేసిరి.

కాంగ్రెసు నిబంధనావళిని సంస్కరించు విషయమై సలహాలనిచ్చుటకొక ఉపసంఘము నియమింపబడెను. ఈ ఉపసంఘము యొక్క నివేదిక నేటి సమావేశములో చర్చింపబడెనని కాంగ్రెసు అధ్యక్షుడు పత్రికాప్రతినిధులతో చెప్పెను. ఈ వ్యవహార విషయమై యింకను చర్చలు సాగింపబడును. అఖిలభారత కాంగ్రెసు కమిటీయొక్క రానున్న సమావేశము కాన్పూరులో గాని, లక్నోలో గాని జరుగును. ఆ పట్టణముల ప్రజాప్రతినిధులతో సంప్రదించిన మీమ్మట స్థలనిర్ణయముచేయబడును. కర్నాటకరాష్ట్రనిర్మాణమువిషయమై వర్కింగ్ కమిటీ సభ్యులకు తమ కోరికను నివేదించుటకై కర్నాటక రాష్ట్ర కాంగ్రెసు కమిటీప్రతినిధులు నేడు వచ్చి మాట్లాడిరి.

దేశములోని కార్మికవ్యవహార పరిస్థితులనుగూర్చి వర్కింగుకమిటీ చర్చించును.

సరిహద్దు నిర్ణయసంఘాలతో నిమిత్తం వుండరాదని గాంధిజీ హితవు

కాంగ్రెస్ కార్యవర్గం చర్చల వివరణ

న్యూఢిల్లీ, జనవరి 25: కాంగ్రెసు వర్కింగుకమిటీవారు నేడు భాషాప్రయుక్తరాష్ట్ర విభజన విషయమై చర్చించుచుండిరని, సభకు పండిత నెహ్రూ, సర్దార్ పటేలు వచ్చిరని నేటి ప్రార్థనానంతర సభలో గాంధిమహాత్ముడు వెల్లడించెను.



భాషాప్రయుక్తరాష్ట్ర సిద్ధాంతమును కాంగ్రెసువారిది వరకే అంగీకరించియుండిరని, ఇట్టి విభజన దేశముయొక్క వైజ్ఞానికాభివృద్ధికి తోడ్పడున దగుటచే అధికారములోనికి రాగానే దానిని అమలుచేయు ఉద్దేశ్యము ప్రకటించియుండిరని మహాత్ముడు చెప్పెను యిట్టి పునర్విభజనము భారతదేశ ఐక్యమునకు భంగము కలిగించరాదనిరి. స్వపరిపాలన యనగా రాష్ట్రములు ఒండొంటితో సంబంధము లేకుండా, కేంద్రముతో సంబంధములేకుండా యిష్టమువచ్చినదారి త్రొక్కుటకాదని, కాగూడదని మహాత్ముడు చెప్పెను ప్రతిరాష్ట్రము తాను ప్రత్యేకమని, సర్వస్వతంత్రమని తలచేయెడల భారత స్వాతంత్ర్యము అర్థవిరహితమగునని, అదృశ్యమగునని, దానితోబాటు వివిధభాగముల స్వాతంత్ర్యము గూడ అదృశ్యమగునని మహాత్ముడు చెప్పెను.

కాంగ్రెసువారి భారత స్వాతంత్ర్య ప్రణాళిక గ్రామ స్వపరిపాలనపై ఆధారపడియున్నది. కాని గ్రామములన్నిటికి శక్తి కేంద్రమునుండి రాలసియున్నది. కేంద్రమునకు అధికారములన్నియు గ్రామములనుండి సక్రమింపవలసియున్నవి. ఇది సంకుచిత రాష్ట్రీయ తత్త్వమునకును, తమిళము, ఆంధ్రము, బొంబాయి, కర్నాటకములవలె పరస్పర కలతలకు, స్పర్థలకు త్రోవదీయుట నాశహేతువగును. ప్రత్యేకతను నిరుత్సాహపరుపవలెనని, ఏకత్వమును పెంపొందింపవలెనని మహాత్ముడు చెప్పుచు ప్రజలను ఐక్యముచేయుటకు హిందీ సాధనముగా నుండుననిరి.

సరిహద్దుల నిర్ణయము విషయమై మహాత్ముడు ప్రస్తావించుచు యిందుకు జాండర్ కమిషను అవసరము లేదని, ప్రజలే సరిహద్దు నిర్ణయముల విషయమై ఒడంబడికపడవచ్చి దానిని మంజూరు చేయుటకు ప్రధాని యెదుట నుంచవలెనని మహాత్ముడనెను. కమిషనుల నేర్పరుచుట విదేశీయ పద్ధతియని, దానిని మనము విడనాడితిమని మహాత్ముడనెను. ప్రజలే సరిహద్దులను నిర్ణయించుకొనుట నిజమైన స్వాతంత్ర్యమని, కమిషనుద్వారా పరిష్కరించుకొనుట తద్భిన్నమని మహాత్ముడు చెప్పుచు మనము పరస్పరాశ్రయపద్ధతిని, పరస్పర సహాయపద్ధతిని అవలంబింపవలెననిరి.

ఢిల్లీ పరిస్థితులు

ఉపన్యాస ప్రారంభమున మహాత్ముడు

(3 వ పేజీ చూడుడు)

ఇండొనీసియా రాజ్యాంగసమస్య

డచ్చి షరతులకు రిపబ్లికన్ల అంగీకారం

బటేవియా, జనవరి 25: ఇండొనీసియాలో శాంతిస్థాపనకు భద్రతామండలి సామరస్యసంఘం ప్రతిపాదించిన ఏర్పాట్లను రిపబ్లికనులు నేడు బేషరతుగా అంగీకరించారు. జనవరి 17 న డచ్చి-ఇండొనీసియా సంధిపత్రంపై సంతకాలు జరిగిన తరువాత ఇరువురూ వివాదాలు బయలుదేరినవి. తరువాత ప్రతిష్టంభన నేర్పడింది. ఇప్పుడీ ఏర్పాట్లను రిపబ్లికువారు అంగీకరించటంతో ప్రతిష్టంభన తొలగిపోయినది. వచ్చే బుధవారంనుండీ, డచ్చివారికీ, ఇండొనీసియనులకూ సంప్రదింపులు ప్రారంభమౌతవి.

న్యూఢిల్లీ, జనవరి, 26: కాంగ్రెస్ అధ్యక్షుడు నియమించిన వ్యవసాయ విధానసంస్కరణల సంఘం ఫిబ్రవరి 5 వతేదీనవర్కాలోసమావేశమవుతుందని తెలుస్తున్నది.

కాశ్మీరు పై త్వరలో సమాధానం కుదరవచ్చు

జనవాక్య నిర్ధారణ గురించి భారత పాకిస్థాన్ ప్రతినిధివర్గాల ఆలోచనలు

అధిగమింప సాధ్యంగాని అవరోధాలేమీలేవని

ఐక్యరాజ్య సమితి వర్గాల విశ్వాసం

లేక్‌సక్సెస్, జనవరి 25: కాశ్మీరు సంస్థానంలో జనవాక్యం నిర్ధారణ చేసే విషయంలో అనుసరింపవలసిన పద్ధతులపై భారత దేశం పాకిస్థాన్‌లకు సమాధానం కుదరగల అవకాశం ఉన్నట్లు ఘరానా వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఉభయ అధినిదేశ ప్రతినిధివర్గాలూ ఈ విషయమై క్రిందటి రెండుమూడు రోజులుగా తమతమ ప్రభుత్వాలతో సంప్రతింపులు సాగిస్తున్నారు.

ఈ సందర్భంలో పరిష్కారం కావలసిన అంశములు ప్రధానంగా మూడుఉన్నవి. కాశ్మీరులో యుద్ధంచేస్తున్న పరాయిసేనలన్నీ నిర్గమించాలి. కాశ్మీరునుండి వెళ్లిపోయిన కాందిశీకులను తిరిగి సంస్థానానికి రప్పించే ఏర్పాట్లుచేసి వారిది వరలో పొందిఉన్న నష్టానికి పరిహారం ఇవ్వవలసి ఉంటుంది. జనవాక్యనిర్ధారణకు భద్రతామండలి అజ్మాయిషీన ఒకతటస్థప్రభుత్వం ఏర్పాటుకావాలి.

సంస్థానంలో శాంతిశాంతి పరిస్థితులు అదుపులో ఉంచేటట్లు చేయడానికి తమ సయిన్యములు అక్కడ ఉండడం అవసరమని ఇంతవరకూ భారత ప్రభుత్వం వాదిస్తూవచ్చింది. మధ్యస్థకాలంలో ఈ సేనలను తాత్కాలికంగా భద్రతామండలి అజ్మాయిషీలో ఉంచితే ఆ ఏర్పాటు ఉభయప్రభుత్వాలకు సమ్మతంగా ఉండగలదని విషయజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

ఇంకా కాందిశీకులు కాశ్మీరుకు తిరిగి రావడం అనేది పెద్ద సమస్యగా పరిణమింపజాలదని భావిస్తున్నారు.

మూడవవిషయం షేక్ అబ్దుల్లా ప్రభుత్వానికి సంబంధించింది. ఇది అతి సుని

2 వ పేజీ చూడుడు

పాకిస్థాన్ రాజ్యాంగం

జిన్నా ఉద్ఘాటన

సంకుచిత రాష్ట్రవాదం కూడదని హెచ్చరిక

కరాచీ, జనవరి 25: పాకిస్థానురాజ్యాంగము పేరియటు ధర్మశాస్త్రములపై ఆధారపడియుండునని నేడు బార్ ఆసోసియేషను సభలో ప్రవక్త మహమ్మద్ జన్మదినోత్సవముల సందర్భమున ఉపన్యసించుచు పాకిస్థాను గవర్నరు జనరలు కాయిదే అజాము జిన్నాగారు ఉద్ఘాటించిరి. పాకిస్థాన్ భవిష్యత్ రాజ్యాంగము పేరియటు ధర్మశాస్త్రములకు అనుగుణముగా నుండదను వారి సంశయములను జిన్నాగారు విచ్ఛేదము గావించిరి. పాకిస్థాను రాజ్యాంగములో మహమ్మదీయులు మాత్రమేగాక మహమ్మదీయేతరులు సైతము భయపడదగినదేమియు నుండదని. ఇస్లాము, ప్రపంచమునకు ప్రజాస్వామ్యమును, సమానత్వమును న్యాయమును, ధర్మమును ప్రసాదించినదనిరి. సంకుచిత రాష్ట్రతత్వమును జిన్నాగారు తీవ్రముగా నిరసించి పాకిస్థానీలందరు తాము ఒకే రాజ్య ప్రజలని భావింపవలెననిరి. రాజ్యమును గొప్పదానినిగా చేయుటకు త్యాగములు చేయవలెననిరి. ప్రాణము సైతము అర్పింపవలెననిరి.

ఉత్తమసమాజ నిర్మాణంలోనే వాస్తవికస్వాతంత్ర్యప్రయోజనం

అజ్మీర్ విద్యార్థుల స్నాతకోత్సవసభలో అమృతకౌర్ ఉపన్యాసం

అజ్మీర్, జనవరి 25: "మానవులంతా అన్యోన్యంగా సౌఖ్యప్రదమైన జీవితాన్ని గడుపుటకు వ్యక్తులు గాను, సామాజిక సభ్యులుగానుఅర్హతపొందితమవిభ్యుత్కాన్ని పూర్తిగా నిర్వర్తించుటకు సంపూర్ణ అవకాశం ఉన్న ఉత్తమ సమాజాన్ని నిర్మింపగలిగినప్పుడే స్వాతంత్ర్యానికి వాస్తవిక ప్రయోజనమేదైనా ఉంటుంది. ఈ లాంటిసమాజవ్యవస్థలో దౌర్జన్యానికి, విద్వేషానికి, భయానికి, అపనమ్మకాలకు, అపోహలకు, అసత్యాలకు, వంచనకు ఏ మాత్రమూ తావుండదు. ఒక వ్యక్తికి గాని, ఒక సంఘానికిగాని ఉన్న హక్కు మరొకరికిగాని, మరొక సంఘానికిగాని ఉండకుండా పోదు. ఇతరుల యోగక్షేమాలను గణించకుండా స్వేచ్ఛగా వర్తించే హక్కునుకోరేస్వాతంత్ర్యం,స్వాతంత్ర్యంగాదు" అని భారత ప్రభుత్వ ఆరోగ్యశాఖామంత్రిణి, రాజకుమారి అమృతకౌర్, అజ్మీర్ లోని ప్రభుత్వ కళాశాలా విద్యార్థుల స్నాతకసభలో ఉపన్యసిస్తూ అన్నది.

"ప్రస్తుతం మన మెదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల్లో, మానవ భవితవ్యాన్ని నిర్ణయించే ప్రధాన సమస్యలను ప్రస్తుత పరిస్థితులకు అనుసంధించకుండా ఆలోచించడం అసాధ్యం. వ్యక్తిగతమైన, లేక జాతీయమైన విభేదాలను పరిష్కరించుకోవడానికి, హింసయే సాధనమని మనం నమ్మినా, నమ్మకపోయినా, మానవ విభేదాలను పరిష్కరించి శాంతిని పునరుద్ధరించడానికి ప్రేమయే అకుంఠిత సాధనమని అనంచల నమ్మకంగల యుగపురుషుడు మహాత్మా గాంధీ, హింసానివృత్తికి తన జీవితాన్నే త్యాగంచేయడానికి కడచినవారం పూనుకొన్నాడు. ఈ నగ్నసత్యాన్ని మనం విస్మరించలేం. యావద్భారతజాతి ఆయన ఆదేశాన్ని శిరసావహించడం మూలంగా యుగపురుషుడు మనలను వీడిపోకుండా దక్కించుకోగలిగాం. మహాత్మాగాంధీ ఆయనకు పూర్వం మహాబుషులు బోధించిన ధర్మాన్ని అనుసరించిన బుజుమార్గాన్ని అనుసరింపకపోతే, గాంధీజీని మనం కోల్పోవచ్చు. ఆయనను కోల్పోయేకన్నా గొప్పదైనదేదీ లేదు. ఆధర్మమార్గానుసర్తులమై మన ఆత్మలను కోల్పోవడమే. దురదృష్టవశాత్తు దగులుకొన్న మన భారతావనిని, అన్నిప్రమాదాలనుండి రక్షించి జాతీయజీవితాన్ని పునర్నిర్మించే బాధ్యత అంతా, యువతీయువకుల చేతుల్లోనే ఉన్నది. ఇందుకు విద్యయే మహత్తర సాధనం. "స్వాతంత్ర్యం లభించిన దాదిగా దారుణ హింసాకృత్యాలతో గూడిన అనేక యిడుములకు లోనైనాం. ఇన్ని యిడుములతోగూడిన స్వాతంత్ర్యాన్ని సాధించుకోవడానికేనా మన మహానాయకులు వారి ననుసరించిన మనం పోరాటం జరిపినది. మనం లక్షించిన స్వాతంత్ర్యం యిదికాదు.

"వర్తమానకాలం మన శక్తిని అగ్నిపరీక్షకు గురిచేస్తున్నది. ఈ అగ్నిపరీక్ష నుండి పునీతమై జయటపడగలగడం స్వశక్తిపై ఆధారపడిఉంటుంది."

విద్యార్థినుల నుద్దేశించి ఉపన్యసిస్తూ, విద్యావంతులైన విద్యార్థినులు కనీసం మూడుసంవత్సరాలైనా యేదో ఒక రూపంలోసంఘసేవచేసినఅనంతరమేవివాహిత గావడం ఆవశ్యకమని, విద్యావంతులయిన స్త్రీలు, అజ్ఞానంలో ఉన్న తమ సోదరీమణులకు సహాయపడకపోతే దేశం ఎన్నడూ అభివృద్ధి పొందజాలదని, అమృతకౌర్ అన్నది.

పాలస్తీనాలో యూదులకు అరబ్బులకు 4 గంటలసేపు హోరాహోరి యుద్ధం

జెరూసలెం, జనవరి 25: జాఫా జెరూసలెం రోడ్డువెంబడి ఉన్న మాంట్ కాస్టెల్ ప్రాంతంలో, యూదు రక్షణ దళాలకు,అరబ్బులకు 4 గంటలసేపు హోరాహోరియుద్ధంజరిగింది. కాకలుతీరిన అరబ్ గెరిల్లా నాయకుడుఅబ్దుల్ ఖాదర్ హుసేనీని, అనేక వందలమంది సాయుధ అరబ్బులకు స్వయంగా నాయకత్వం వహించి ఈ పోరాటాన్ని నడిపాడు.

17 మంది యూదులను చంపామని, తాము యిద్దరిని కోల్పోయామని, మరి నల్గురు గాయపడ్డారని, అరబ్బులు చెప్పుకొంటున్నారు. తమలో 10 మంది చనిపోయినమాట నిజమేగాని, అరబ్బులను 10 మంది చంపివేశామని యూదులు అంటున్నారు.

బ్రిటిష్ సాయుధశకటాలు భారీ మరఫిరంగులు మొదలైన మారణాస్త్రాలతో బిళ్ళి అరబ్-యూదు యుద్ధాన్ని చెదరగొట్టగలిగాయి.

నిన్న ఉదయం హగానా (యూదురక్షణ సైన్యం) మెరుపుసైన్యాలు, రీహోవత్ (యూదుపట్టణం) పద్ద మకాంచేసి ఉన్న అరబ్బులపై జాడిచేసి, కొంతమందినిచంపి వారి గుడారాలనన్నింటిని తగులబెట్టివట్లు తెలుస్తున్నది. ఈ ప్రాంతంలో 11 మంది యూదులను అరబ్బులు చంపినందుకు ప్రతీకారంగా ఈజాడి చేశామని హగానా అంటున్నది.

ఈనాడు పాలస్తీనాలో, యూదులు, అరబ్బులు ఎంతడబ్బయినాపరిగుప్పించి ఆయుధాలను కొంటున్నారు. దీనినిబట్టి చూస్తే పెద్ద సైన్యాన్ని పోషించడానికి తగిన ఆయుధసంపత్తి అరబ్బులకుగాని, యూదులకుగాని లేదని తెలుస్తున్నది.

జైసాల్మర్ సంస్థానంపై దాడి

జరిపిన పఠానుల పలాయనం

భారత సమాఖ్యలో చేరిన సంస్థానాలపై దురాక్రమణను సహింపమని బల్దేవ్‌సింగ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 25: మొన్నశుక్రవారంనాడు పశ్చిమరాజపుటానా సంస్థానాలకు చెందిన జయ్‌సాల్మేర్ సంస్థానంపై దాడి జరిపి ప్రజల దోచుకొని హత్యచేసి గ్రామాలతగులబెట్టిన పఠాను మూకలు వెంటనే పారిపోయినట్లు వార్తలు వచ్చినవి. దురాక్రమణవార్త వినగానే ఒకసారి సేనలే గాక జోధ్‌పూర్ సంస్థానసేనలున్నూ దాడి జరిగిన ప్రాంతానికి వెళ్లినవి. దుండగులు జయ్‌సాల్మేర్‌పట్నానికి 24 మైళ్ల దూరానఉన్న 'దేవా' అనేచోట దాడి జరిపినట్లు ఇప్పుడు వార్తలు వచ్చినవి. జోధ్‌పూర్ బికనీర్ సేనలను దుండగులక్షూ ఘర్షణ జరిగిందీలేందీ ఇంతవరకు తెలియలేదు.



రక్షణశాఖామంత్రి సర్దార్ బల్దేవసింగ్ హెచ్చరిక

ఆదివారం లక్నోలో జరిగిన సైనిక ప్రదర్శనసందర్భంలో ఉపన్యసిస్తూ అధినిదేశరక్షణశాఖామంత్రి సర్దార్ బల్దేవ్ సింగ్ జయ్‌సాల్మేర్ సంస్థానంపై జరిగిన దురాక్రమణను నిరసిస్తూ ఈవిధంగా చెప్పారు." జయ్‌సాల్మేర్ సంస్థానం భారత సమాఖ్యలో చేరినందున ఆ సంస్థానంపై జరిగిన దాడిని భారత సమాఖ్యపై జరిగినట్లే భావింపవలసి ఉంటుంది. సమాఖ్యలోచేరిన

(3 వ పేజీ చూడుడు)

'ఇత్తిహాదుల్ పాలన మాప్రజలక్షేమాన్ని రాజవంశాన్ని సర్వనాశనం చేస్తుంది'

నిజాం నవాబుగారికి రామానందతీర్థ హెచ్చరిక

హైదరాబాద్, జనవరి 25: "వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ప్రకటించాలి" అని హెచ్చరిస్తూ నిజాంకు రామానందతీర్థా హెచ్చరిక. "ఈనాడు హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్నది ఇత్తిహాదుల్ ముస్లిమీన్ లేనపేభావం ప్రజల్లో బాగా వ్యాపించింది. ఈ మూర్ఖమతోన్మాదులు చేసే క్రూరకృత్యాలు ఊహించనీలేనంత ఘోరంగా ఉన్నాయి. సంస్థానంలో ఇత్తిహాదుల్ ముస్లిమీన్‌ల పాలన, ప్రజాభద్రతను, సంస్థానాధీశుని, ఆయన వంశాన్ని సర్వనాశనం చేస్తుంది. సంస్థాన క్షేమాన్నాకాంక్షించి, నేను మీకీ లేఖ వ్రాస్తున్నాను"అని హైదరాబాద్ సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థ నిజాంప్రభువుకు ఒకలేఖ వ్రాస్తూ హెచ్చరికచేశారు:

సంస్థానంలో ప్రజల దుస్థితిని ముఖ్యంగా బీదర్‌నగర్ లోనూ తదితర ప్రాంతాలలో ప్రజలపై జరుపబడిన ఘోరకృత్యాలను స్వామిజీ నిజాందృష్టికి తెచ్చాడు. బీదర్‌నగర్ సంఘటనల విచారణకు ఒక కమీషన్‌ను నియమించాలని స్వామీజీ కోరారు.

సంస్థానాన్ని ప్రజాస్వామిక భారతాధినివేశంలో చేర్చి, వెంటనే సంపూర్ణబాధ్యతాయుత ప్రభుత్వాన్ని ప్రకటించాలని,

(3 వ పేజీ చూడుడు)

వర్తకులకు శుభవార్త
వాణిజ్య - జాతీయ పక్షపత్రిక.
సంపాదకుడు:— అలపాటి సాంబశివరావు.
ఆంధ్రదేశ ఆర్థిక, పారిశ్రామిక, వ్యాపారాభివృద్ధికై కృషిచేసే ఏకైక తెలుగుపత్రిక, తొలిసంచిక సంక్రాంతికి వెలువడింది.
సంవత్సర చందా రు 3—0—0, అర్థసంవత్సరమునకు రు 1—8—0
నేడే చందాదారులుగా చేరండి. అన్నిచోట్లా ఏజంట్లు కావాలి.
వివరాలకు: "వాణిజ్య" పొన్నూరు. (గుంటూరు జిల్లా)

భారత లక్ష్మి బ్యాంక్ లిమిటెడ్.,
సెంట్రల్ ఆఫీసు: మద్రాసు 1.
బ్రాంచీలు: బెజవాడ, బొబ్బిలి, కాకినాడ, గుడివాడ, గూడూరు, గవర్నరుపేట, (బెజవాడ) కావలి, మచిలీపట్నం, మద్రాసు, నరసాపూరు, నూజివీడు, రామారావుపేట, (కాకినాడ) రాజోలు.
చేర్మన్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లు:
శ్రీ బొబ్బిలి రాజా.
మూడు మొదలు తొమ్మిది నెలలవరకు అన్ని బ్రాంచీలలోను సీజన్ డిపాజిట్లు తీసికొనబడును. వడ్డీ 2¾% మొదలు 3¼% వరకు యివ్వబడును. వివరములకు వ్రాసి తెలిసికొనవచ్చును.
భోగరాజు వెంకటరత్నం,
మేనేజింగ్ డైరెక్టరు.

గంటల పంచాంగం

నర్వజిత్ సం॥ పుష్య బ॥ ప్రథమ
1948 సం॥ జనవరి 27 మంగళ వారం
మం॥ ప్రథమ ప 8-44 ఏష్యం విదియ తె 4-58 ఆర్రో సా 4-35 శ్వస్తి ఉ 6-51 ల 8-15 కు
బ॥ తృతీయ జనవరి 28 బుధవారం
బు॥ తృతీయ లా 1-31 మఘ ప 1.41 శ్వస్తి రా 8-50 ల 10-16 కు

ఆంధ్రపత్రిక

నర్వజిత్ సం॥ పుష్య బ॥ ప్రథమ
మంగళ వారము

గాంధిజీ సలహా

సత్వరము ప్రత్యేక కర్నాటక రాష్ట్రమును నిర్మించవలెనని కర్నాటకనాయకులు ఢిల్లీకి రాయబారము వెడలి కాంగ్రెసు కార్యవర్గమునకు, గాంధిజీకి తెలిపిరి. అలా తను కోరికను మన్నించకపోయిన "కేంద్రరాష్ట్రశాసనసభల సభ్యత్వములకు రాజీనామా నివ్వ అనుమతించవలసినది" అని కాంగ్రెసు కార్యవర్గమునకు తాము సమర్పించిన నివేదికయందు తెలియజెప్పిరి. కర్నాటక రాష్ట్రకాంగ్రెసు సంఘము ఈ నెల 14 వ తేదీన చేసిన తీర్మానము ననుసరించే వారి నివేదికయున్నది. కాంగ్రెసు కార్యవర్గము ఏమి సమాధానము ఇచ్చినదో వెల్లడి కాలేదు. కాంగ్రెసుసూతన నిబంధనల విషయమున ఉపసంఘము తయారు చేసిన నివేదిక చర్చింపబడినదనీ, ఆ చర్చలు ఇంకనూ సాగగలవనీ తప్ప అంతకుమించి అధ్యయనం రాజేంద్ర ప్రసాద్ గారు పత్రికా విలేఖరులకు తెలుపలేదు. కాంగ్రెసు నిర్మాణ నిబంధనల మార్పు కార్యకలాపముతో రాష్ట్రముల పునర్నిర్మాణ వ్యవహారము పెనవేసికొనియున్నది. ఉపసంఘ నివేదిక ఆ సమస్యను గురించి సూచనలు చేసియుండక తప్పదు. కాంగ్రెసు అధ్యక్షుడు సూతన నిబంధనల గురించి ఉపసంఘ నివేదికను చర్చించితిమని అనుటలో ఆ అంతరార్థమున్నదని ఊహించవచ్చును. కాంగ్రెస్ రాష్ట్రసంఘముల నిర్మాణము భాషాప్రయుక్తరాష్ట్ర సిద్ధాంతము ననుసరించి జరిగినది ఆ సూత్రము ననుసరించి రాష్ట్రముల విభజన పునర్నిర్మాణము జరుగవలెనన్నది ఇపుడు రాజ్యాధికారము కూడ హస్తగతమైనదనుకొని నూతన రాజ్యాంగమును కూడ నిర్మించుచున్నది కాబట్టి భాషారాష్ట్ర నిర్మాణమునకు పూనుకొనకపోయి యున్నది.

రాజేంద్రప్రసాద్ గారు చెప్పినదాని అంతరార్థము ఎటులున్నప్పటికీ, కాంగ్రెసు కార్యవర్గము భాషారాష్ట్రముల నిర్మాణమును గూర్చి తీవ్రముగ చర్చించినదని గాంధిజీ తన ప్రార్థనోపన్యాసమున జెప్పడమేగాక కర్నాటకుల రాయబారులవల్లనే గాంధిజీ ఆజ్ఞచే భాషారాష్ట్రముల గురించి మాట్లాడెనని అనుచున్నారు.

భాషారాష్ట్రనిర్మాణ సందర్భమున తెగనుండి సమస్యలలో, సరిహద్దుల నిర్ణయము ప్రధాన స్థానము వహించుచున్నదనీ నిర్మాణము జరగవలసియున్నదనీ, ఆయా రాష్ట్రములకు సరిహద్దుల విషయమున ఒప్పందమునకు వచ్చుట అత్యంత అవసరము.

గ్రీసులో ప్రభుత్వపక్షం వారి అరెస్టు

గొరిల్లాప్రభుత్వ ఉత్తర్వు

బెల్‌గ్రేడ్, జనవరి 25. "గ్రీకుప్రభుత్వపక్షంవారిని కనిపించిన చోటనల్లాపట్టుకొనిపైదుచేయ" మనిగోరిల్లాఅధికారులు తమసైన్యాలకు ఉత్తర్వులిచ్చినట్లు యుగోస్లావ్ వార్తాసంస్థ తెలుపుతున్నది.

ఈ ఉత్తర్వుపైనవే గ్రీకుప్రభుత్వంలో మాజీమంత్రి, 65 ఏండ్లవృద్ధుడూ అయిన లూకాస్ కోట్సోపెటలోస్ అనేఆయనను ఒకవారంక్రిందటపట్టుకొన్నామని గోరిల్లా రేడియో చెబుతున్నది. గ్రీసుప్రభుత్వం ఖైదుచేసిన తమ నాయకులు గవ్రిలియోయిస్, హాజ్జిజెజ్ మొదలైనవారిని విడిచిపెడితే లూకాస్ మంత్రివదలిపెడతామని గొరిల్లావాళ్లు ప్రకటిస్తున్నారు. ప్రభుత్వం ప్రజాస్వామ్యవాదులైన గొరిల్లాపక్షంవారిని అరెస్టుచేసి హింసిస్తున్నతకాలం ప్రభుత్వ పక్షంవారిని విడివిగా పట్టుకొంటూనేఉంటామనీ మాని వారికేమీ ప్రమాదం జరగనియ్యమనీ గొరిల్లాఅధికారులు హెచ్చరిస్తున్నారు.

శేఖ్‌మూర్ సంస్థానంలో రాజకీయ ఖైదీల విడుదల

సిమ్లా, జనవరి 25. శేఖ్‌మూర్ మహారాజు, తన జన్మదిన సందర్భంలో 23 మంది రాజకీయ ఖైదీలను విడుదలచేశారు. వారందరు లక్నాకాని ఇతరత్రా బాధ్యతలేమీ ప్రభుత్వం నిర్బంధమని హెచ్చరించారు. మిగిలి ఉన్న ఖైదీలను సుఖంగా విడుదలచేయమని కోరారు.

ఫ్రెంచిప్రభుత్వ ఆర్థిక సంస్కరణలు

అంతర్జాతీయ ద్రవ్యనిధి అర్థాంగీకారం

వాషింగ్టన్, జనవరి 25: ఫ్రాంకువిలువ తగ్గించడానికి ఫ్రెంచి ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని అంతర్జాతీయ ద్రవ్యనిధి ఆమోదించింది. కాని బంగారం లోను, యితరదేశాల కరెన్సీలోనూ స్వేచ్ఛా వ్యాపారాన్ని కల్పించ ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయాన్ని నిధి నిరాకరించింది. నధి నిరాకరణను లెక్క చేయకుండా తన ఆర్థికసంస్కరణలను పూర్తిగా అమలుపర్చడానికే ఫ్రెంచి ప్రభుత్వం నిశ్చయించుకొన్నది.

తన ఎగుమతివాణిజ్యం ఫలితంగా సేకరించుకొన్న వైదేశిక కరెన్సీలను, యెక్కువగా హెచ్చుతగ్గులు సంభవించే మారకం రేటు ప్రకారం, నిర్బంధంగా మార్కెట్టులో విక్రయించడానికి ఫ్రాన్సు నిశ్చయించుకుంటే, నిధిలో సభ్యత్వం గలిగిన యితరదేశాలు తీవ్రంగా దెబ్బ తినవలసి వస్తుందని, యిందుమూలంగా ఫ్రెంచిప్రభుత్వం ఆశించిన లక్ష్యాలుకూడా సాధింపబడజాలవని అంతర్జాతీయ ద్రవ్యనిధి ఫ్రెంచిప్రభుత్వానికి సూచించినట్లు, యివ్వాళ వెలువర్చిన ప్రకటనలో తెలియపర్చింది.

ఫ్రెంచి దిగుమతి వ్యాపారస్థులు తమ విదేశద్రవ్యంలో సగభాగం స్వేచ్ఛగా మార్కెట్‌లో విక్రయించాలని, నాన్-బేసిక్ దిగుమతులకుగాను, ఈ విదేశ ద్రవ్యాన్ని ఫ్రెంచి దిగుమతివ్యాపారస్థులు కొనుక్కొనే అవకాశం కల్పించాలని, ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయించినట్లు అంతర్జాతీయ ద్రవ్యనిధి దృష్టిపర్చింది. విదేశ పర్యటన సాగించే ఫ్రెంచి పౌరులకుగూడా ఈద్రవ్యాన్ని పంపే అవకాశం ఉంటుంది.

ఫ్రెంచి ప్రభుత్వ ప్రకటన

క్రొత్త మారకంరేటు ప్రకారం ఘనమారు 215 ఫ్రాంకులు ఒక డాలర్‌కు, 864 ఫ్రాంకులు ఒక పౌనుకు సమానమని ఫ్రెంచి ప్రభుత్వం యీ రాత్రి ప్రకటించింది. బంగారంలోనూ యితర దేశాల కరెన్సీలలోను స్వేచ్ఛా వ్యాపారం కొద్ది రోజుల్లోనే ప్రారంభం కాగలదని గూడా ఫ్రెంచి ప్రభుత్వం తెలియజేసింది.

ఈ క్రొత్త మారకం రేటుప్రకారం యితర దేశాల కరెన్సీల కొనుగోలు ఖర్చు ప్రాంకుకన్నా నూటికి 80 రెట్లు అధిక మౌతుంది.

ఫ్రెంచి, ఇంగ్లాండ్ ప్రభుత్వాల ప్రకటన

ఫ్రెంచి ఆర్థిక సంస్కరణలను ముఖ్యంగా, అతి తేలికగా లభ్యంకానట్టి యితర దేశాలకరెన్సీలను స్వేచ్ఛగా మార్కెట్‌లో విక్రయించడాని ఫ్రెంచి ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని బ్రిటన్ అంగీకరించలేదు. ఉభయ ప్రభుత్వాలు ఆర్థిక సంప్రదింపుల పర్యవసానంగా తమకు అంగీకారం కుదరలేదని తెలుపుతూ యీ రాత్రి సంయుక్తంగా ఒక ప్రకటన చేశాయి. స్టర్లింగ్, పౌండు ప్రాంతాల వాణిజ్య సంబంధాలు, దెబ్బతినకుండా చూచేందుకు ఉభయ ప్రభుత్వాలు, సన్నిహితంగా సహకరించి పని చేయుటకు నిశ్చయించు కొన్నట్లు యీ ప్రకటనలో పొడుపుచేయబడింది. బ్రిటిష్ కోశాగార శాఖామంత్రి సర్ స్టాఫర్డు క్రిప్స్ యిటీవల ప్యారిస్ వచ్చి సాగించిన సమాలోచనల సందర్భంలో, ఉభయ ప్రభుత్వాల వైఖరి పరస్పర విరుద్ధంగా ఉన్నదని, యీ విభేదా లెట్లున్నప్పటికి, ఉభయ ప్రభుత్వాలు పరస్పర సహకారంతో పని చేయుటకు, స్టర్లింగ్ ప్రాంతాల మధ్య వాణిజ్య సంబంధాలలో వీలైనంత తక్కువ పడుదుడుకు లుండేటందుకు అవసరమైన చర్యలను తీసుకొనుటయని యీ ప్రకటనలో స్పష్టపర్చబడింది. పసిఫిక్ ప్రాంతంలోని ఫ్రెంచి భూభాగాల లోని రూపాయికి, ప్రాంక్‌కుకు విలువలతో మార్పేమీ ఉండదు.

స్వతంత్ర భారత రాజ్యాంగం

నెలయందుగా ప్రకటించాలని లిబరల్ ఫెడరేషన్ తీర్మానం

బొంబాయి, జనవరి 25: నేషనల్ లిబరల్ ఫెడరేషన్ కౌన్సిల్ నేటి ఉదయాన్ని టి. ఆర్. వెంకటరామశాస్త్రిగారి అధ్యక్షతన బొంబాయిలో సమావేశమైంది. లిబరల్ పార్టీ ప్రముఖ సభ్యులైన సర్ చినుభాయ్ పటేల్, అర్. జి. కంబోజ్ మొదలైన నృపతికి పానుభూతి తెలుపుతూ తీర్మానాలు చేసినతర్వాత, మార్చి నెలఖరున మళ్లీ సమావేశం కావాలని నిర్ణయించారు. స్వతంత్ర భారత రాజ్యాంగం నవంబరులోపల పూర్తి అవుతుందని పరిమత్తు దానిని తిరుపరి పరిశీలించి అంగీకారానికి తగినదిగా ఒకనెల లోపలైనా దాన్ని ప్రజలకు ప్రకటించవలసి యుండగా దాన్ని ప్రజలకు ప్రకటించ తగిన మరొక తీర్మానం చేయబడింది.

సరిహద్దు సంఘటనలపై కల్పిత వార్తలు

కొన్ని రాష్ట్రప్రభుత్వాలకు నిజాంప్రభుత్వ ఆక్షేపణ

హైదరాబాదు, జనవరి 25: భారత యూనియనునందలి పత్రికలు నిజాము సంస్థానమునకు ప్రతికూలముగా ప్రచారము సాగించు చున్నందుకును, ముఖ్యముగా సదరు పత్రికలు సరిహద్దు సంఘటనల విషయమై అబద్ధములు, కల్పితములునగు వార్తలు ప్రచురించు చున్నందుకును హైదరాబాదు ప్రభుత్వము భారత యూనియనునందలి కొన్ని రాష్ట్రీయ ప్రభుత్వములకు ఆక్షేపణ తెలిపినని తెలియుచున్నది.

కల్పితమగు ఈ వార్తలు కరపత్రముల రూపమునను, పత్రికలేఖల రూపమునను ఉద్భవమగుచున్నవని, బెజవాడ, బొంబాయిలలో అవి ముద్రింప బడుచున్నవని, సంస్థాన సరిహద్దు వెలుపల పనిచేయుచున్న రహస్య రేడియో స్టేషన్లుగూడ వానిని బ్రాడ్‌కాస్టు చేయుచున్నవని చెప్పుచున్నారు.

"నివేదికసమర్పించెనను మాట అబద్ధము"

మూసీ ప్రకటన

హైదరాబాదు, జనవరి 25: బెజవాడ, కృష్ణాజిల్లా పర్యటనానంతరము సరిహద్దు సంఘటనల విషయమై ఇండియా ప్రభుత్వమునకు తానొక నివేదిక సమర్పించెనని, ఈ సరిహద్దు సంఘటనల సందర్భమున తీవ్రవ్యక్తిగతానుభవములనీ రాష్ట్రీయ ప్రభుత్వములను కోరకలెనని తానందులో సూచించెనని పత్రికలు ప్రచురించిన వార్తలు నిజముకావని హైదరాబాదు నందలి ఇండియన్ నేషనల్ జనరలు శ్రీ కె. ఎమ్. మున్షీ గారు నేడు ప్రకటించిరి. ఆ. ప్రె.

పాకిస్థాన్‌కు నిజాం 70 కోట్ల ఋణం

ఇచ్చినమాట అబద్ధమని హైదరాబాదు ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, జనవరి 25: హైదరాబాదు నిజాము పాకిస్థాను ప్రభుత్వమునకు 70 కోట్ల రూపాయల ఋణమిచ్చెనని కొన్ని పత్రికలు ప్రచురించిన వార్త 'కేవలము నిరాధారము' అని నిజాముప్రభుత్వమువారు నేడొక పత్రికా ప్రకటనలో తెలిపిరి. ఆ. ప్రె.

నిజాం మంత్రి రామాచార్ రాజీనామా

హైదరాబాద్, జనవరి 25: నిజాం మంత్రివర్గంలో వ్యవసాయ శాఖామంత్రిగానున్న శ్రీ జి. రామాచార్‌గారు తమ మంత్రిపదవికి రాజీనామా ఇచ్చినట్లు తెలుస్తున్నది. ఇత్తేహాద్‌ఉల్ ముస్లిమీన్‌వారి ప్రయోజనాలు సైనికదళాల రద్దువిషయంలో ఏర్పడిన అభిప్రాయభేదాలే వీరి రాజీనామాకు కారణమైనట్లుకూడా తెలుస్తున్నది. సంస్థానంలో జరుగుతున్న ఆకృత్యాలకు వీరికేమీ సంబంధములేవీ లేవీనగర్, నిజామాబాద్ జైలులో ఉదంతాలకు వివరిస్తూ వీరు నిజాం నవాబుగారికి తనుపదవికి రాజీనామా ఇస్తూ లేఖవ్రాశారు.

శ్రీ రామాచారిగారు తమ రాజీనామా పత్రాన్ని నిజాంప్రభువుకు స్వయంగా అందజేసినట్లు రూఢిగా తెలుస్తున్నది.

ఇవ్వాళ హైదరాబాద్ రేడియోస్టేషన్ నుండి బ్రాడ్‌కాస్టు ప్రసంగంచేస్తూ తాను ప్రయివేట్ సైన్యాలన్నింటికి ప్రతికూలుడనని రామాచారిగారు చెప్పడంగానట్టి దాఖలాలున్నవి. వాటిని భద్రతామండలికి సమర్పించాము. ఒక విచారణ సంఘమే వస్తే పాకిస్థాన్ భారత సమస్యపై జరిపిన దుశ్చర్యలన్నింటినీ అవసరమైన పత్రంతో నివేదిస్తాం.

"పరిపాలనాధికారం తమ పరంగా ఉన్నంతకాలం భారతదేశ గౌరవ ప్రతిష్ఠలకు ఏలాంటి భంగం కలుగనివ్వమని భారత ప్రభుత్వం తీర్మానించుకొన్నది. భారత దేశం హిందువులకు, సిక్కులకూ ముస్లింలకు అందరికీ మాతృదేశమే, కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి అవసరమైన రక్షణ ఇస్తుంది. ఇది తమ మాతృదేశం కాదని అనుకొన్న వారికి దేశం [illegible] భాగాన్ని చిన్నచేసి వారక్కడకు పోయి సుఖంగా కాలం [illegible] జీవించవచ్చు మరి తత్ఫలితాన్ని నిర్యాలించి జాతీయ సైన్యం ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం నిశ్చయించుకున్నది."

భారత ప్రభుత్వ సైనిక విభాగాన్ని విడిచి 15 [illegible] పెట్టిన వారం [illegible] పెంచి [illegible] యిచ్చుదారిని వీరు పక్షం 50 కోట్ల యా కావసి ఉంటుందనీ, విభజనకు [illegible] సైనికరక్షణ యివ్వడానికి ప్రభుత్వం [illegible] చేసిందనీ [illegible] త్రిను [illegible] గారు స్థిరత వహించారు.

సర్ జఫ్రుల్లా ఖాన్ ఆరోపణలకు సర్దార్ బల్దేవ్‌సింగ్ జవాబు

సైన్యంలో భారతీయులు పరివిగా చేరాలని విజ్ఞప్తి

లక్నో, జనవరి 25: "భారతదేశానికి ఏ దేశంపైనా, చివరికి పాకిస్థాన్‌పైన కూడా ఎలాంటి అసూయలూ లేవు. అయితే ఎవరైనా మనపై దురాక్రమణ జరిపితే, అట్టి దురాక్రమణను శాయశక్తులా ప్రతిఘటించి తీరుతాము." అని భారత అధినేత దేశ ప్రభుత్వరక్షణ శాఖామంత్రి సర్దార్ బల్దేవ్ సింగ్ నేడిచట జరిగిన సైనిక సమీకరణ ఉత్సవసందర్భంలో జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించారు.

ఈ ఉత్సవలక్ష్యాన్ని వివరిస్తూ సర్దార్ బల్దేవ్ సింగ్ గారిలా అన్నారు. "ఇది సంగ్రామ సన్నాహాల్లో ఒక భాగం కానే కాదు. ఏ దేశంకూడా మంచిసైన్యం లేనిది ముందుకు సాగిపోలేదు. ప్రతి స్వతంత్రరాజ్యానికీ తన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవడానికి సుశిక్షితమైన బలిష్ఠమైన సైన్యం అవసరం. సైన్యం ప్రజలను అణచివేయడానికేనని అపోహను తొలగించడానికే ఈ ఉత్సవాలు ఏర్పాటు చేయడమైంది. ఆగస్టు 15 తరువాత భారత సైన్యం దేశసేవకు సమగ్రమైన సైన్యంగా మారిపోయింది. దేశానికి సేవచేయడమే ఈ స్వతంత్రసేన లక్ష్యంగాని దేశాన్ని బానిసత్వంలో ఉంచడంగాదు. భారతదేశరక్షణకే ఈ సైన్యం గనుక ప్రతివారూ సైన్యములో చేరాలి. అది ప్రతి భారతీయుని విధి. స్వాతంత్ర్యాన్ని పొందిన పిమ్మట ఆ స్వాతంత్ర్యాన్ని సంరక్షించడం సైన్యం దేగాక, ప్రజల బాధ్యతకూడా అయి ఉన్నది.

"దేశాన్ని రెండు రాజ్యాలుగా విభజించడంవల్లమన సైనికబలం తగ్గిపోయింది. గత రెండు సంగ్రామాల్లోనూ మన సైన్యం గొప్ప పేరుప్రతిష్ఠలను ఆర్జించింది. దేశం స్వాతంత్ర్యాన్ని పొందిన అనంతరం పూర్వపు సంప్రదాయాలకు తగ్గట్టుగా వ్యవహరించడం చాలా అవసరం గదా.

"సైన్యంలోని అన్ని ఉన్నత ఉద్యోగాలలోనూ భారతీయులనే ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం నిశ్చయించింది మన సైన్యనిర్మాణానికి బ్రిటిష్‌వారు చాలా తోడ్పడ్డారు. ఇప్పుడు వారి బాధ్యత తీరిపోయింది. ఆగస్టు 15 అనంతరం ఆబాధ్యత మనమీద పడింది."

భద్రతామండలిలో సర్ జఫ్రుల్లాఖాన్ గారు చేసిన ఆరోపణలను గురించి సర్దార్ బల్దేవ్ సింగ్ యిలా చెప్పారు. "కాశ్మీరు దాన్‌లో ఉన్న తమ యింటిని దోపిడీ చేశారని సర్ జఫ్రుల్లా ఖాన్ గారు భద్రతామండలి సమావేశంలో ప్రకటించారు. తనబల్లు నిజంగా లూటీ అయిందీ లేదీ అసలు పరిస్థితిలోఉందీ చూచుకోవడానికి ఈ పాకిస్థాన్ ప్రతినిధి ఆగ్రామానికైనా వెళ్లలేదు. అలాంటిదేమీ జరుగలేదు భారత ప్రభుత్వం ప్రకటిస్తే దాన్నయినా అంగీకరింపను గిరి స్వగ్రామం నుండి వినూనాలు బయలుదేరి కింద దోపిడీలు జరుపుతున్న ముస్లింలను హింసా, సిక్కు ప్రాంతాలను లూటీ చేయవలసిందిగా ఆదేశాలిచ్చినట్లు అనేక దాఖలాలు ఉన్నవి.

"కాశ్మీరు సంఘటనలలో పాకిస్థాన్‌పక్ష ప్రమేయం లేదని సర్ జఫ్రుల్లాఖాన్‌గారు వాపించారు. బాగానేఉంది. అయితే ఈ గుండుసులకు పాకిస్థాన్ ద్వారా దారి ఎవరు ఇచ్చారు. వీరికి భద్రత ఎవరు యిచ్చారు. ఎవరు కలుగజేశారు? పాకిస్థాన్ ప్రమేయం గురించి సూచ్యద్ద కాదనడానికి వీలుగానట్టి దాఖలాలున్నవి. వాటిని భద్రతామండలికి సమర్పించాము. ఒక విచారణ సంఘమే వస్తే పాకిస్థాన్ భారత సమస్యపై జరిపిన దుశ్చర్యలన్నింటినీ అవసరమైన పత్రంతో నివేదిస్తాం.

దక్షిణాఫ్రికా భారతీయుల సత్యాగ్రహము

నేడు ఆరంభింపబడెను

వోల్క్స్‌రస్టు, (ట్రాన్స్వాలు) జనవరి 25: బ్రిటిషుదక్షిణాఫ్రికాలోని భారతీయులను అచట స్థిరాస్తిహక్కులులేకుండ నివేదించెడి శాసనమును ఆమలుపరచినందుకై అచటి భారతీయులు సత్యాగ్రహము ప్రారంభించెదమని ఇదివరలో ప్రకటించియుండిరి. దక్షిణాఫ్రికాలోని ఒక రాష్ట్రమునుండి ఇంకొక రాష్ట్రమునకు వలసవచ్చెడివారిని కంట్రోలు చేయుటకై వలస రెసిస్టెన్సులేమను చట్టమొకటి 1913 సం॥ లో శాసింపబడెను ఈ చట్టమును ఉల్లంఘించుచు నేడు 15 నుండి భారతీయులు నెటాలునుండి సరిహద్దులనుదాటి ట్రాన్స్వాలు పరగణాలోనికి ప్రవేశించి శాసనోల్లంఘనమును ఉపక్రమించిరి. ప్రభుత్వానుమతి పత్రములు లేకుండ సరిహద్దులనుదాటి వీరు పోవునుండగా ఇద్దరు పోలీసులు చూచుచుండిరి. కాని వారేమియు చేయలేదు. 801 మంది భారతీయులను 150 మంది యూరోపియనులనుకూడా అచటకువచ్చిచూచిరి. ట్రాన్స్వాలులోని సత్యాగ్రహోద్యమ నాయకుడగు డా॥ వై. యం. దాదూగారు యీ సత్యాగ్రహులకు స్వాగతమొసంగిరి సంగ్రహముగా కొందరు నాయకులు ఉపన్యసించిరి. అచట సత్యాగ్రహులకొరకు సిద్ధముగా నుంచబడిన మోటారుకారులలో ఎక్కి వారందరును జోహాన్సుబర్గుకు వెళ్లిరి. వీరికి స్వాగతమొసగుటకు వేలకొలది భారతీయులు విచ్చేసిరి. ఇచట జరిగిన సభలో డా॥ యూసఫ్ దాదూగారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి.

సుమారు 35 సం॥ క్రిందట గాంధిమహాత్ముడు మొట్టమొదట సత్యాగ్రహమను మాతనాస్త్రమును ప్రయోగించియుండెను. ఇప్పుడు తిరిగి రెండవమారు యీ అస్త్రమునే భారతీయులిచట తిరిగి ప్రయోగించుచున్నారు. 1946 సం॥లో భారతీయుల నిరాశ్రయ నిషేధచట్టము శాసింపబడెను. దానిని ప్రతిఘటించుటకై యీ సత్యమునిప్పుడు సాగించుచున్నాము.

దక్షిణాఫ్రికా ప్రభుత్వ ప్రతినిధులతో కలిసి పాకిస్థాన్ ప్రతినిధులను ఇండియా ప్రభుత్వ ప్రతినిధులను ఒక రౌండుటేబిల్ సభను జరపవలెననియు, దానిమూలముగా దక్షిణాఫ్రికా భారతీయ సమస్యను పరిష్కరించవలెననియు జనరల్ స్మట్స్ కోరుచున్నాడు. అందుకొరకై పాకిస్థానును ఇండియాను రాయబారులను పంపదలంచియున్నాడు. తన మాటను అదుపుదాటని గులాములవంటి భారతీయులను కొందరిని తన రాయబారులుగా పంపదలంచుచున్నాడు. అటువంటి రౌండు టేబిల్ సభవల్ల ప్రయోజనములేదు. అట్టిది దక్షిణాఫ్రికా భారతీయుల కెంత మాత్రమును అంగీకారయోగ్యము కాజేరదు. 1927 సం॥ 1932 సం॥ లో దక్షిణాఫ్రికా ప్రభుత్వముతో ఇండియా గవర్నమెంటును జరిగిన ఒడంబడికల ననుసరించి యీ రౌండు టేబిల్ సభను జరుపగోరుచున్నాడు. కాని అది పనికిరాదు. 1946 సం॥లో సంయుక్తరాజ్య నుమోదించేసిన తీర్మానమును ననుసరించిన రౌండు టేబిల్ సభయాత్రమే అంగీకారయోగ్యమనును.

సభముగిసిన పిమ్మట చాలామంది జనులు గుంపులు బయలుదేరి 15 మంది సత్యాగ్రహులు పరిశుద్ధులు బాటివచ్చి డేగాలను చేసికొనియున్న ప్రదేశమునకు వెళ్లి చూచిరి. ఈసత్యాగ్రహులు తాము పరిమితులేకుండా ట్రాన్స్వాలులోనికి ప్రవేశించినట్లుగా నేడు ట్రాన్స్వాలు ప్రభుత్వమునకు తెలియజేసెదరు.

ఫిలిప్పీన్ దీవులలో భూకంప బీభత్సం

చర్చి గోపురంకూలి 13 మంది మరణం 11-గత 50 ఏళ్లలో కనీవినీ ఎరుగని తీవ్రత

న్యూయార్కు, జనవరి 23: ఫిలిప్పీన్ దీవుల మధ్య గంలో ఘోరమైన భూకంపం సంభవించినట్లు ఇప్పటివరకూ వచ్చిన వర్తమానాలవల్ల తెలుస్తున్నది. ఈప్రాంతంలో ఇంత భయంకరమైన భూకంపం గత 50 సంవత్సరాలలో ఎన్నడూ రాలేదు. మానేదీనిలో విపరీతమైన నష్టము వాటిలోనుండి పదుగురుమరణించడమేగాక లక్షన్నరపౌనులకూ పైగా నష్టం సంభవించినట్లు తెలుస్తున్నది." సీబూ, నెగ్రోస్, లేటేదీవులకు కూడా భూకంపం తాకిడి తగిలింది. పానేలో చర్చి గోపురం కూలిపోయి కొందరు మృతులైనారు. భూకంపం తాకిడికి మొత్తం పట్టణం దుమ్మూ తీవ్రవేగంతో తగిలి అందులో నివసించు [illegible] పని [illegible] పోయినవి. న్యూయార్కులోని ఫోర్డ్‌హామ్ యూనివర్సిటీ [illegible] జనరల్ జోసెఫ్ విలియమ్ [illegible] భూకంపమైన [illegible] ఇదివరకెన్నడూ సూచించలేదు [illegible] ఫిలిప్పీన్ దీవుల [illegible] భూకంప [illegible] ఇదే అభిప్రాయం.

కర్నాటక రాష్ట్రం

కాం. కార్యవర్గానికి రాయబారము

ఢిల్లీ, జనవరి 25: కర్నాటక రాష్ట్ర కాంగ్రెసు కమిటీ తరపు ప్రతినిధులున్నూ, రాజ్యాంగ పరిషత్తులో కర్నాటక సభ్యులును రాష్ట్రీయ శాసనసభలలోని కర్నాటక సభ్యులును కలిసి నేడు ఢిల్లీలో కాంగ్రెసు వర్కింగు కమిటీవద్దకు రాయబారముగా వచ్చిరి. ప్రత్యేక కర్నాటక రాష్ట్రము వెంటనే ఏర్పాటుచేయబడవలెనని కోరిరి. అవిధముగా వెంటనే ప్రత్యేక కర్నాటక రాష్ట్రమును ఏర్పాటుచేయనియెడల, ఈ జనవరి 14 తేదీని కర్నాటక రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సమావేశములో చేయబడిన తీర్మానము ప్రకారముగా కేంద్ర శాసనసభలోను రాష్ట్రీయ శాసనసభలలోను ఉన్నటువంటి కర్నాటక శాసనసభ్యులు తమ శాసన సభ్యత్వ స్థానములకు రాజీనామా నీయవలసి వచ్చునని చెప్పిరి. మద్రాసురాష్ట్ర ప్రభుత్వము లో రాష్ట్ర కర్నాటకుల మాట లెక్కచేయబడుటలేదు. ఆంధ్రరాష్ట్రము ప్రకటింపబడిన తోడనే కర్నాటకరాష్ట్రము కూడా విభజింపబడని యెడల యీ కర్నాటక ప్రాంతములో పరిపాలన సవ్యముగా సాగదు. నీలగిరి, దక్షిణ కన్నడం, ప్రాంతాలలోను కోయంబతూరు, సేలం, బళ్లారి జిల్లాలలోను కర్నాటకులు అనామకులై యుందురు. కర్నాటక పారిశ్రామిక అభివృద్ధికి ప్రణాళికను అమలుపరచుటకు అవకాశము ఉండదు. కర్నాటకరాష్ట్రము ఏర్పడినచో తప్ప ఆర్థికాభివృద్ధి కలుగనేరదు ఇండియా ప్రభుత్వ ప్రధానమంత్రి నెహ్రూగారు ఆంధ్రరాష్ట్రమును వెంటనే ఏర్పాటు చేసెనుని వాగ్దానము చేసిరి. కర్నాటక ప్రాంతము కొంత బొంబాయి రాజధానిలోను మరికొంత మద్రాసురాజధానిలోను చీలియున్నది. విరితిగా చీలియున్న కర్నాటకరాష్ట్రము ఎక్కువ కష్టనష్టముల ననుభవించుచున్నది. కనుక, ఆంధ్రరాష్ట్రమునకంటె కర్నాటక రాష్ట్రమునే మున్ముందుగా ఏర్పాటుచేయవలెను. ఆంధ్రరాష్ట్రమును ముందుగా విభజించుటవల్ల కర్నాటకులకు ఇప్పటున్న దురవస్థకంటె ఎక్కువదురవస్థ యేర్పడగలదు. కర్నాటకులు సొంతరాష్ట్రమును ప్రత్యేకంగా కోరుచుండుటను జూచి వీరు ఇతరులతో కలిసి మెలసి యుండలేకవిడిపోదలంచుచున్నారని కొందరు వాదించుచున్నారు. భాషాప్రయుక్త రాష్ట్రవిభజన వెంటనేజరుగవలెను. అది జరిగినపిమ్మటనే ఇండియా ప్రభుత్వములోని అంతర్భాగములుగా యీ రాష్ట్రములన్నియు స్వయమైన క్రమ విశ్వాసముతో వర్ధిల్లగలవు. దేశమును బాధించుచున్న పెద్ద వ్యవహారసమస్యలు కొన్ని ఉన్నపనేసంగతి మాకు తెలియును. అట్టి వ్యవహారసమస్యలు కొంత కాలమువరకు ఉంటూనే ఉండగలవు. కర్నాటక రాష్ట్రమునుగాని ఆంధ్రరాష్ట్రమునుగాని ప్రత్యేకంగా ఏర్పాటు చేయుటవల్ల దేశాన్ని బాధించుచున్న వ్యవహార సమస్యల పరిష్కారమునకు ఆటంకములు కలుగజాలవు ఈభాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణమును త్వరగా పూర్తిచేసి యెడల కేంద్రప్రభుత్వాన్ని యీ ప్రత్యేక రాష్ట్రము ఎక్కువ ఉత్సాహశక్తులతో తోడ్పడగలవు బహుభాషా ప్రయుక్తమైన ప్రస్తుతపు కలగాపులగపు రాష్ట్రీయ ప్రభుత్వవర్గములు చాలా అసమర్థముగా పనిచేయుచున్నవి. అందువల్ల ప్రజలు అసంతుష్టిజెంది కాంగ్రెసు వర్గములు యెడల గౌరవ విశ్వాసములను గోల్పోవుచున్నారు ఇట్టి సంతుష్టిని అసమర్థతను తొలగించుటకై భాషాప్రయుక్త రాష్ట్రములను వెంటనే ఏర్పాటు చేయవలెను. అని ఈ కర్నాటక ప్రతినిధులతోకూడిన రాయబారవర్గము విన్నవించెను.

ఈ రాయబార వర్గమునకు కర్నాటక రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులగు యన్. నిజలింగప్పగారు నాయకత్వము వహించిరి. మద్రాసు మాజీ రెవిన్యూమంత్రి కరంసుగారును బొంబాయి ప్రభుత్వ వ్యవసాయమంత్రి యం. పి. పాటిల్ గారును, రాజ్యాంగ పరిషత్సభ్యుడగు డి. ఆర్. దివాకరుగారును ఈ రాయబార వర్గములో చేరియున్నారు.

స్వాతంత్ర్య వీరుల స్మరణ

నెల్లూరు, జనవరి 26: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ నేడుదయం డా॥ తాజుద్దీన్ గారి అధ్యక్షతక్రింద సమావేశమైనప్పుడు శ్రీ తుర్లపాటి పురుషోత్తంగారు నేడు జనవరి 23 స్వాతంత్రదినోత్సవమైనందువల్ల విరామ తీర్మానమును ప్రతిపాదించు నుద్దేశముతో పలికిరి. సభాధ్యక్షులు డా॥ రాజన్‌గారు విరామ తీర్మానమునకు బదులు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని త్యాగంచేసిన స్త్రీ పురుషుల పవిత్రస్మృతికై రెండునిమిషములు నిశ్శబ్దముగా సభ్యులు నిలబడవలెనని సూచించిరి.

ఈ తరువాత శ్రీ తుర్లపాటి పురుషోత్తంగారు, ఆస్మాద్ ఇబ్రహీంగారు నిలబ

ంధ్ర సరిహద్దు ప్రచారం

రాసు నిర్మించినది, గౌరవం కాపాడినది ఆంధ్రులు

మదరాసు, జనవరి 26 : ఆంధ్రసరిహద్దు సంవారు ఏర్పాటుచేసిన బహిరంగ సభ న్న సాయంకాలం నాగేశ్వర ఘాటు సమీపాన ఐదు వేలమంది వచ్చిరి. శా నికేతనం యువతులపాటతో సభ రంభమయ్యెను. అధ్యక్షత వహించిన సు సాంబమూర్తిగారు, ఆంధ్రరాష్ట్ర ర్మాణం నాలుగైదు నెలలలో జరుగను నియు, సరిహద్దులవిషయమై అరవలు పతివరకు కోరుచుండుట చేతను, కన్న ం తెల్లారు నిర్ణయం ధిక్కరించి బ జిల్లా కోరుతూ కోరుచుండుట చేతను, పి. లో చేరిపోయిన చాందాబస్తరు, స్సాలో చేరిపోయిన గంజాం కోరా లు తిరిగి సంపాదించుటకును, యిపుడి గారం అవసరమని చెప్పిరి. మదరాసు ం రెండుభాషలవారికి ముఖ్య పట్నం కుండాలని పదేండ్లక్రిందటనే సెల్లి చితమనియు, యిటీవల జరిగిన ఆంధ్ర ర్రాజకీయ సభకూడ అట్లే తీర్మా వనియు, సరిహద్దులు నిర్ణయించేవరకు రానే ఆంధ్రరాష్ట్రానికి ముఖ్యపట్నం కుండాలనియు, సరిహద్దులు న్యాయం నిర్ణయింప బడాలనియు ఆంధ్రులు కో న్నారని చెప్పిరి.

శ్రీ ఆకెళ్ల నరశింహంగారు, మదరాసు ం పుట్టుపూర్వోత్తరాలు పూసగుచ్చి ఈస్టుఇండియా కంపెనీ నాటినుండి త్ర దెలిపిరి. పోర్చుగీసువారు ఫాక్టరీ కునేందుకు లేకులపక కప్పబోసిన టుగనుక వారిభావములో లేకులపక గను "మద్రాసు" అనిపేరుగనుక, ఆపేరు నగరానికి వచ్చెను. ఇంగ్లీషువారు వర్త పారంభించినాక, వారి దుబాషులు కులు నీజెంటులు అందరు తెలుగువారే. కండి 1851 వరకు అన్ని కృత్తులందు ర తెలుగువారే యుండిరి. 1839 సం॥ న్నివిషయాలు రాష్ట్రంలో తెలుగు నే చెప్పాలని జి. ఒ. ఉండెన. 1852 మొదటి శాసనసభలో పురజనుల నిధి గాజుల లక్ష్మీ నరశింహం చెట్టి 6 అప్పటివరకు అరవల కీవూరు ప్రమే మీ లేకుండెననిరి.

టి. సుందరరావు నాయుడుగారు, రాసులో ఆంధ్రులు స్వంత బిడ్డలు కులు దత్తపుత్రులుగా నున్నారనియు, మానాలలో భేదమున్నా ఆస్థి పంప లలో సరిసమానంగా నుండాలనియు పిరి. ఇపుడు వారు కొరవులవలె మనం డవులవలె పోట్లాడుకుంటే బాండరీ మను కృష్ణ రాయబారంవలె రానున్న ది.

కర్ణ. తా. శం. శాస్త్రిగారు, మద రులో అరవల పెత్తనం వచ్చి పేర్లన్ని మపేర్లుగా మార్చేస్తున్నారనియు, అవ రం పాపయ్యగారి పాపంపండి యిపుడు పయ్యరు పిధి— అని బోర్డు అరవంలో దనియు, నేడు ప్రభాత భేరీలో తిరు గా వుంటే తెలిసిందనిరి. మన దేశం కమంతా మదరాసు పోర్టరు ద్వారా గను గనుక మదరాసుని విడువజాల రి.

శ్రీ రామచంద్రుని వెంకటప్పగారు, రాసుని ఆంధ్రులు కోరనే గూడదని వ కాంగ్రెసువారు తీర్మానించడం బబనియు, వివాదం వచ్చినపుడు ఎవరి స్కులు వారు చెప్పకుంటారు, మూడో రు తగవు తీరుస్తారనిరి. ఆంధ్రుల ప్రచా "కూచ్చుల" అని కోయంబతూరు సభా న్మానంలో వర్ణించబడగా హిందూ పత్రి లో కూడు అంటే మొరటు ప్రపగాండా చారం, అని ప్రకటించింది. గాంధిగారు ంద్ర ప్రతికూల ప్రచారం హుతల ్వరానే చేయమన్నారు. నోటిమాటగా చారం చేయడం మొరటుతనం దన్నారు.

అరవ అను శబ్దానికి అరవభాషలో ల పెంకెవారు అని అర్థం. వారి తమిళ ంటువులలోనే వ్రాశారు. కనుక వారిని ళులనడం గాని అరవలనవద్దు. 71 సం॥ జనాభాలెక్కల రిపోర్టులో లుగువారు తమిళులకన్న ఎక్కువ న్యాభిలాష గలవారు అని వ్రాసివుంది. ప్పుడు యీ నగరంలో ఆంధ్రులు తి భావంతులుగా నున్నారని వల్ల తెలియగలదు. మదరాసునగరం ంధ్రులు వదలుకొంటే, దక్షిణాంధ్రులు నలోనుండి తెగిపోతారు. మదరాసు గరం ఎవరిది అనువిషయం యిపుడు జల సమ్మతిపై నిర్ణయించరాదు. ఇంత లం అరవల ప్రాబల్యంవల్ల పరిస్థితులు రుమారు చేసినారు. కనుక సరిహద్దు ంఘమే నిర్ణయించాలి. మదరాసు ఆది ండి తెలుగుచారిడే అనుటకు అనేక నిద నాలు గలవు.

ముత్తురంగ అక్షరాభ్యాసం

త్యాగరాజ మదల్యారు అను తమిళుడు సం॥నుండి తాను తెలుగుభాష నేర్చు ని తప్పుడు ఉచ్చారణగల అరవం బాధ లగించుకొంటినని తెల్పుచు కొన్ని ద్యాలు వ్రాసిరి.

మదరాసు పూర్తిగ అరవలదేయని వాదించు భక్తవత్సలంగారి మామగారను ముత్తురంగ మదల్యారు చెంగల్పటుజిల్లా స్వస్థలంలో చిన్నపుడు అరవవాద్యారులు దొరక్క తెలుగు అయ్యవార్లవద్ద తెలుగు లోనే అక్షరాభ్యాసం పొందితినని బళ్లారి జెయిలులో చెప్పియుండిరి.

తమిళులయిటీవల మదరాసు వచ్చినట్లు రుజువవుతువుండగా, నగరమంతా కోరి తెలుగువారిని పొమ్మనుట అరబ్బీ ఒంటె కథవలె నుండనిరి.

మధుర కాపురస్థులు ముత్తుస్వామిచెట్టి గారు మధురలో 100 కి 80 మంది తెలుగు వారున్నారనియు, పాఠశాలలలో తెలుగు లేకుండా ప్రభుత్వంవారు నేడున్నారని యు, తమ తెలుగుభాష చంపేకుండా తను శ్రద్ధ వహించాలనియు కోరిరి.

మదరాసుగౌరవం నిలిపిరి

బి. ఎస్. శర్మగారు, మదరాసు నగ రంలో మొబిటి ఖద్దరువస్త్రాలయం నాగే శ్వరరావుగారు స్థాపించిరనియు, కాం గ్రెసు ఉద్యమములన్నింట తెలుగువారే పాల్గొని ముందంజవేసి, రాజకీయోద్యమ మున యీ నగర గౌరవం కాపాడిరనియు, మొన్న గాంధివర్షే అన్నసత్రం వేయించి వీరందరికి వసతులిచ్చింది తెలుగువారేగాని, అరవలుకారు, తెలుగువారిని పొమ్మని ఏ నోటితో అనగలరని ప్రశ్నించిరి.

మహాంకాళి రావుగా రుపన్యసించిన పిమ్మట, పీరంశాపుగారు పద్యాలు చదివినాక సభముగిసెను.

"భారతసమాఖ్య యెడ భక్తి కలిగి ఉండండి"

ముస్లిములకు సర్ మహమ్మద్ ఉస్మాన్ సలహా

చెన్నపట్నం, జనవరి 24: భారత దేశంలో ఇస్లాం మతాన్ని రక్షించటానికి పూనుకొన్న వ్యక్తి గాంధీజీ. ఆయన ఈ వయస్సులో, మత సామరస్యంకోసం ప్రాణత్యాగం చేయటానికి కూడా సిద్ధమైనారు. ఆయన సూచించిన మరతుల్ని పెద్దలు అనుల్లా పెద్దామని హామీ ఇచ్చిన తర్వాతనే, ఉపవాసవ్రతాన్ని విరమించారు. అట్టి గాంధిజీకి మీ ఋణాన్ని ఎట్లా తీర్చుకోదలచుకున్నారు? ఆయన కోర్కెలకు అనుగుణంగా, మన కార్యక్రమాల్ని మార్చుకోవటం శ్రేయస్కరం" అని సర్ మహమ్మద్ ఉస్మాన్ నిన్న సాయంకాలం బాక్ క్వెటింగ్ హాల్ ఆవరణలో, ప్రవక్త మహమ్మద్ జన్మదినోత్సవ సందర్భంలో జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ సోదర ముసల్మానులకు ఉద్బోధించారు.

చెన్నపురి ముస్లిం ప్రముఖులు ఈ సందర్భంలో ఒక విందును ఏర్పాటు చేశారు. విందుకు ముస్లిమేతరులు అనేకులు వచ్చారు. జనాబ్ హమీద్ ఖాన్ అతిథుల్ని ఆహ్వానిస్తూ మహమ్మద్ ప్రవక్త ఈ ప్రపంచంలో శాంతి, సహోదరం, సర్వ మానవ సౌభ్రాతృత్వం స్థాపించటానికి అవతరించాడని అన్నారు.

సర్ మహమ్మద్ ఉస్మాన్ ప్రసంగిస్తూ ఆగస్టు 15 తర్వాత దేశానికి పట్టిన దురదృష్టాన్ని తొలగించటానికి బాపూజీ చేస్తున్న కృషికి తమ కృతజ్ఞత తెల్పారు. పండిత జవహర్ లాల్ నెహ్రూ భారత ప్రభుత్వానికి మతానికి సంబంధంలేదని ప్రకటించారు. మన రాజ్యాంగ నిర్మాణంకూడా అలాగే జరుగుతున్నది. ఈ రాజ్యంలో అల్పసంఖ్యాకుల క్షేమానికి, అభివృద్ధికి రాజ్యాంగం సంపూర్ణ బాధ్యత వహిస్తుంది. పాకిస్తాన్‌కుపోయిన మహమ్మదీయులను మనహోయించినా ఇక్కడ దాదాపు ఐదు కోట్ల ముస్లిములున్నారు. వీరు జాతీయ దృక్పథాన్ని అలవరుచుకోవటం అవసరం. ఇంకనుంచి మత నియోజక వర్గాలుండవు. ఒక మతంవారిని ఇంకొక మతంవారు ఎన్నుకోవాలి. దీనికి సౌహార్ద వాతావరణం సహనభావం కావాలి. మహమ్మద్ ప్రవక్త చెప్పిన సూక్తుల్ని మనంగమనించి, పాటిస్తే మనం ఉజ్వల భవిష్యత్తు అనుభవించగలుగుతాము అని సర్ ఉస్మాన్ అన్నారు.

మౌలానా గులాంమహమ్మద్ మెహదీ ఖాన్—మద్రాస్ షియాఖాజీ—తర్వాత ఉరుదులో ప్రసంగిస్తూ ప్రవక్తయొక్క ఆదేశాలను భారత ముస్లింలు మరిచేపోయారు కాబట్టి, ఇన్నికష్టాలు వచ్చాయన్నారు. తన మంచితనంవల్ల, సోదర భావంమూలాన, పాకిస్తానీ కృతజ్ఞతను సంపాదించుకోటం ఇస్లాం ధర్మం. సర్వ మానవ సమానత్వం, సౌభ్రాతృత్వం సంపాదించటానికి పురోగమించే వ్యక్తికి ఎవ్వరూ అడ్డురాకూడా రక్షించటమే "జిహాద్" (మతయుద్ధం) యొక్క తాత్పర్యం. అలా చేయగలిగినవాడు మనకు శాంతి తత్త్వం అని మౌలానాగారన్నారు.

"అనుమానాలను తొలగించండి"

డా॥ సుబ్బరాయన్ ఉపన్యసిస్తూ మనమంతా ఒకే తల్లిబిడ్డల మనేసంగతి మరువరాదన్నారు. హిందూదేశీయులు పాకిస్తానికి పేరుపడ్డారు. మనది మైత్రీప్రభుత్వం కాదని నెహ్రూజీ ప్రకటించారు. చరిత్రలో ఇంతవరకూ మతప్రభుత్వమనేదే లేదు. మనపూర్వులు విజ్ఞాన వ్యాప్తి చేయటానికి దూరప్రయాణాలు చేశారు. మనమంతా కలుపుకుపోయే తత్త్వం మయినప్పటికీ, సహన భావంతోనే జీవిస్తున్నాం.

"కాని తమ జీవితాలకి సంబంధంలేని పాకిస్తాన్‌కోసం ఇక్కడిమహమ్మదీయులు ఎందుకు అలజడి చెయ్యాల్సివచ్చింది? దానితో అనుమానాలు ప్రారంభమయ్యాయి. ఆ అనుమానాల్ని పోగొట్టండి. జిన్నా అధమంభారత దేశంలో నాల్గోవంతైనా కావాలని పట్టుపట్టాడు. ఫలితమేమిటి? కనని, వినని కృత్యాలు జరిగాయి. చివరికి ప్రస్తుతం ఐక్యరాజ్యపరిషత్తులో విచారణలో ఉన్న సమస్యను ఎలానైనా పరిష్కరించాలని పటేల్ ఎంతో ప్రయత్నించాడు. కాని అది విఫలమయ్యాయి.

ఈదేశంలో అనేకులు ప్రవక్తలు జన్మించారు. గాంధీజీ అందులో ఒకరు. నెహ్రూలాంటి వ్యక్తులంతా శాంతిస్థాపనకై కృషిచేస్తున్నారు. మూడోయుద్ధాన్ని గూర్చి అప్పుడే వ్యవహారాలు ప్రారంభించాయి. భారత పాకిస్తానులు రెండూకలిసి పనిచేస్తే, ఈ మూడోయుద్ధం బెడదనుంచి ప్రపంచాన్ని తప్పించగలవు శాంతి ఎక్కడభగ్నమైనా, దాని ఫలితాన్ని మనం కూడా అనుభవించక తప్పదు. అదే గాంధీజి అభిప్రాయం. మీరు ఈ మత రాజకీయాల్ని వదలండి. ఆర్థిక కార్యక్రమాల కోసం ఏర్పడ్డ కక్షుల్లో చేరండి. అని డా॥ సుబ్బరాయన్ ఉద్బోధించారు.

శ్రీ శామ్యుయల్ రంగనాథం మాటలాడుతూ హిందూ ముస్లిం సఖ్యతచే భారత విజ్ఞాన నాగరికతలు అభివృద్ధి చెందాయన్నారు. కాని మత విద్వేషాలను కొందరు రెచ్చగొట్టటంతో, పశుత్వం ప్రబలి, చిరకు సిద్ధుతో తలవాల్చుకొనే పరిస్థితిల్ని మనం అనుభవించాల్సి వచ్చింది ప్రజాస్వామ్య ఆదర్శాలకు నిల్చే ఇస్లాంమతం. భారతాభివృద్ధికి చెయ్యాల్సిన కార్యం బోలెడుంది. ఆత్మవిశ్వాసానికి దారితీసే దుష్టశక్తుల్ని తొలగించి, సామరస్యంతో భారతదేశాభివృద్ధికి పాటుపడదాం. మనల్ని ప్రస్తుతం ఎదుర్కొంటున్నవి మత సమస్యలుకావు. వ్యాధి, లీదరికం, ఆకలి, అవిద్య. వీటిని తొలగించటానికిబదులు, అవివేకంతో ఒక మహావ్యక్తిచేత ఉపవాసవ్రతం చేయించాం. ఆయనకు పెద్దలు ఇచ్చిన హామీలను మనమంతా ఆచరించాలి. అప్పుడు మనం విజ్ఞానోన్ముఖులమై ఉత్కృష్టతను సాధించటమేకాక, ప్రపంచానికే దారి చూపగలమన్నారు శ్రీ రంగనాథంగారు

మౌలానా సయ్యద్ అబ్దుల్ వహాబ్ బుఖారి ప్రసంగించినతర్వాత జనాబ్ కాశింసేట్ గారి వందనాల్తో కార్యక్రమం ముగిసింది.

గాంధిజీహితవు

(1-వ పేజీ తరువాయి)

ఢిల్లీ పరిస్థితుల విషయమై ప్రస్తావించెన. ఢిల్లీలో సుహృద్భావము, సఖ్యభావము నెలకొనుచున్నదని, తమలో దాము కలహించుచున్న యెడల మామూలుగా పని పాటలు చేసికొనుట అసంభవమని ప్రజలు తెలిసికొనుచుండిరని హిందూ మహమ్మదీయమిత్రులు చెప్పుట తనకు హృదయానందము కలిగించెనని మహాత్ముడనెను. పరిస్థితులుచక్కబడుటచేత ఇకముందు ప్రతిహింసకుపుడు సిద్ధు తమతో అభిమతము ఒక మహమ్మదీయుని ప్రార్థన సభకు తీసికొనిరావలెనని మహాత్ముడు సూచించెను.

తరువాత మహాత్ముడు మెహరౌలీలో నున్న జుక్కీయాల్ క్రిస్టన్ దార్గా ఉర్సు విషయమై ప్రస్తావించెను. ఈ ఉర్సు రేపు ప్రారంభము కానున్నది. ఈ ఉర్సులో యిదివరకు హిందువులు మహమ్మదీయులు గూడా పాల్గొనుచుండిరని మహాత్ముడు చెప్పుచు దీనిలో హిందువులు యిదివరకు వలెనే పాల్గొనవలెనని, మహమ్మదీయులు పాల్గొన దలచేయెడల వారికి సంపూర్ణరక్షణ యొసంగవలెనని కోరెను. పోలీసుల సహాయము తీసికొనరాదని, ప్రజలే పోలీసులు చేయుపనులను నిర్వర్తింపవలెనని ఆయన చెప్పెను.

ఢిల్లీలో తాము సాధించిన పనికి సంతసము, ప్రశంసాభావము వెల్లడించు తంతి వార్తలు ప్రపంచము నందలి దళదేశములనుండి వచ్చుచుండెనని మహాత్ముడు చెప్పుచు ప్రపంచ ప్రజలలో కలిగిన ఆశాభావము నెరవేరునట్లు వ్యవహరింపవలెనని ఉద్బోధించిరి. ఇటీవలజరిగిన రాక్షస కృత్యములు తాత్కాలికజాడ్యము మాత్రమేఅని ఆయన ఆశించెను. ప్రజలహృదయములు స్వస్థముగానున్నవన్నెను తన ఉపవాసము ప్రజలజాడ్యమును, శాశ్వతముగా మరల నది తలచూపకుండ కుదుర్చునని ఆశించెను.

తరువాత మహాత్ముడు తాను వార్ధా వెళ్లు విషయమై ప్రస్తావించెను. తాను ప్రజాసేవకే అచ్చటికి వెళ్లుచుండెనని, రాజేంద్రబాబుగూడ అచ్చటికి వచ్చుచుండెనని మహాత్ముడనెను. తన్ను వార్ధావెళ్ల నివ్వవలెనని కోరెను. ఢిల్లీ ప్రజల ఆశీర్వచనముతోను, తాను లేనిసమయమున ఢిల్లీ ప్రశాంతముగానుండునను నమ్మకంతోను మాత్రమే తాను వార్ధావెళ్లగలనని. పాకిస్తానుకు కూడ తాను వెళ్లగోరుచుండెనని మహాత్ముడు చెప్పెను, ఇప్పుడు పాకిస్తాను విదేశమగుటచేత పాకిస్తాను ప్రభుత్వ ఆహ్వానంపై గాకపోయినను, వారి అంగీకారము, అనుమతిపై మాత్రమే వెళ్ల వీలగునని రి.

కాశ్మీర్ పై సమాధానం

(1-వ పేజీ తరువాయి)

శిలమైనది. అబ్దుల్లా ప్రభుత్వానికే జనవాక్య నిర్ధారణాధికారం ఉన్నదని భారత ప్రభుత్వం ఇప్పటివరకూ వాదిస్తూవచ్చింది. అయితే కక్షుదారు లందరితరఫునా ఐక్యరాజ్యసమితి తరఫునా ప్రతినిధులను నియమించి తటస్థ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి ప్రజాభిప్రాయం తెలుసుకోవడం అంత కష్టంగాదని ఐక్యరాజ్యసమితివర్గా లభిప్రాయపడుతున్నట్లు తెలుస్తుంది.

జనవాక్య నిర్ధారణ జరిగిన అనంతరం కాశ్మీరులో స్థిరప్రభుత్వ స్థాపన విషయం తేల్చవచ్చునని నిన్నటి సమావేశంలో అమెరికాప్రతినిధి చేసిన సూచన భద్రతా మండలి సభ్యులలో ఎక్కువమందికి అంగీకారంగా ఉన్నట్లు కన్పిస్తుంది. రేపుఅపరాహ్ణంలోపున తలవని తలంపుగా ఏనో కొత్తసమస్యలు ఉత్పన్నమైతే తప్ప అనుకున్నదానికంటే ముందుగానే కాశ్మీరు వివాదం పరిష్కారం కాగలదని అభిజ్ఞవర్గాలు అభిప్రాయ పడుతున్నట్లు కన్పిస్తున్నది.

కాశ్మీర్ యుద్ధగతి

న్యూఢిల్లీ, జనవరి 25: కాశ్మీరు పోరాటంగురించి ఈరాత్రి రక్షణశాఖ ఈ దినపత్రికటన చేసింది: "జనవరి 23 వ తేదీన పూంచ్‌కు నైరృతిదిశగా పూంచ్ నదినిదాటి దుండగులు మన స్థావరాలపై దాడిజరిపిరి. మన గస్తీదళాలు దుండగులపై కాల్పులు జరిపినవి. దుండగులలో 25 గురు హతులైనారు. పూంచ్‌కి ఆగ్నేయంగా 60 మందిదుండగులు దాడిచేశారు. వీరిలో 19 మంగి మన సైనికదళాల కాల్పులకు ఆహుతి అయినారు. నౌషేరా, ఊరి ప్రాంతాలనున్న దుండగుల స్థావరాలపై మన విమానాలు దాడిచేసినవి.

కాశ్మీరు సరోమ్ గార్డ్సు క్రిందటి మూడురోజుల్లో విశేష ధైర్యసాహసాలను ప్రదర్శించి దుండగులను తరిమివేశారు. పాటన్‌కోట్ - జమ్మూరోడ్డుకు రెండు మైళ్లు ఉత్తరంగాఉన్న రోడ్రాగ్రామంలో ఒక్క హోంగార్డ్ అయిదుగురు దుండగులను కాల్చివేశాడు. హోమ్‌గార్డ్సుఉన్న ప్రాంతాల శత్రు గూఢచారులు ముస్తరు పట్టుబడ్డారు.

ఢిల్లీ, తూర్పు పంజాబు ప్రాంతీయ సేనాని లెఫ్టినెంట్ జనరల్ కరియప్ప శాన్ కోటనుండి ఆదివారం జమ్మూవెళ్ళి గులాం మహమ్మద్ బక్షీగారితో కాశ్మీరు యుద్ధగతినిగురించి చర్చించారు. సైనిక దళాలను పరిశీలించారు.

పలానుల పలాయనం

(1-వ పేజీ తరువాయి)

సంస్థానాలను భారతభూభాగాన్ని సంరక్షించినట్లే సంరక్షించెదమని అధినివేశ ప్రభుత్వం పలుమారులు ప్రకటించింది. మన ప్రజల భయభ్రాంతుల చేయుటకు పాకిస్తాన్ ప్రభుత్వం దుండగులను యథేచ్ఛగా ప్రవర్తించమని మనదేశంపైకి తోలినది. ఇలాంటి దుశ్చేష్టలకు భారతప్రజలు భయపడతారని పాకిస్తాన్ ప్రభుత్వం భావిస్తే ఆ ప్రభుత్వం చాలా పొరపాటుపడుతున్నదని హెచ్చరింపవలసి వస్తుంది. ఇలాంటి సరిహద్దు అతిక్రమణలను, దురాక్రమణలను ప్రభుత్వం ఎన్నటికీ సహింపదు. ఇలాంటి దురాక్రమణలను పాకిస్తాన్ ప్రభుత్వం తనమంచికోసరమే ప్రోత్సహింపకుండా ఉండాలి.

"పాకిస్తాన్‌ను నిర్మూలించాలనే ఉద్దేశ్యం మాకేమీ లేదు. అలాగని పాకిస్తాన్ ప్రభుత్వం జరిపే ఈ దుశ్చేష్టలను భారత ప్రభుత్వం సహించిఊరుకుంటుందని అర్థం కాదు."

రామానందతీర్థ హెచ్చరిక

(1-వ పేజీ తరువాయి)

భారతయూనియన్‌లో చేరడంకన్నా సంస్థానానికి వేరే బ్రతుకు తెరువులేదని ఈషని ఎంతత్వరగా చేస్తే అంత మంచిదని స్వామీజీ కోరాడు. నిజాం సమాధానం కోసం రెండు రోజులు నిరీక్షించి ఉంటానని స్వామీజీ తనలేఖలో తెలియజేశారు. సంస్థానకాంగ్రెసు ఆగ్వర్యాన ప్రజలు ప్రారంభించిన సత్యాగ్రహోద్యమ లక్ష్యాలు రెండేనని, అవి హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో చేరడం, సంస్థానంలో సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వం ప్రకటింపబడడం. అని నిజాంకు స్వామీజీ విజ్ఞప్తిచేశారు, భారత యూనియనులో హైదరాబాద్ సంస్థానం చేరడంలోనే సంస్థానానికి, నిజాం వంశానికి ప్రయోజన ముంటుందని స్వామీజీ అన్నారు.

"కడచిన ఆరుమాసాలుగా సంస్థాన ప్రజలు అహింసామార్గంలో పోరాటాన్ని సాగించారు. ఈ ప్రజాపోరాటం వాస్తవిక ఆశయాలను గమనించక పోవడమేగాక ప్రజాపోరాటాన్ని కృరాతి కృరంగా అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. రిజర్వుపోలీసులు, మిలిటరీ బలగము, ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌లు, విలయతాండవం చేస్తున్నారు. సంస్థానాన్ని రక్షించి మీ పాలనను కొనసాగించడమనే సాకుతో, ప్రజల నణచడానికి తమకు వీలైనన్ని హింసాసాధనాలను ప్రయోగించారు. మతోన్మాదులైన ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌ల ఆధిపత్యంసాగడం, మీకు మీ వంశానికి, మీ సంస్థానప్రజల క్షేమానికి సర్వ నాశనకరం" అని స్వామీజీ హెచ్చరించాడు.

యూనియన్ ముస్లింలకు శ్రీ సుబ్బరాయన్ హెచ్చరిక

కౌన్సిల్‌లో 'హోంగార్డ్సు' బిల్లుపై చర్చ

చెన్నపట్నం, జనవరి 25: డా॥ తాజుద్దీన్ గారి అధ్యక్షతను నేడు మద్రాసు కౌన్సిలువారు సమావేశమైనపుడు డా॥ పి. సుబ్బరాయన్ గారు హోంగార్డులబిలును ప్రతిపాదించుచూ హోంగార్డులు దేశంలో గండవపంక్తి రక్షణవంటిదనియు, ప్రజలకు ఆత్మరక్షణలో శిక్షణ యిచ్చుటయే హోంగార్డుల నిర్మాణోద్దేశ్యమనిరి. నిత్య పరిపాలనలో మహాత్ముడు చెప్పినట్లు కుల తత్వములతో పనిలేదు. భారత ప్రధాని తెలిపినట్లు మన ప్రభుత్వమునకు మతములతో నిమిత్తములేదు. అహింసా యుతముగా ఆత్మరక్షణకు శిక్షణపొందిన భారత పౌరసేన పనిచేయు దినమునకు తామెదురు చూచుచున్నామనిరి.

మౌనాహెన్సుమన్‌గారు స్త్రీలను హోంగార్డులుగా చేర్చకుందురా అని అడిగిరి. అది స్త్రీల అభిమతముపై ఉండునని యు, చేర నిచ్ఛగించుచో చేరవచ్చునని యు, గిట్టనిచో దూరముగా నుండవచ్చునని యు సభానాయకులు చెప్పిరి. భీమారావుగారు బళ్లారిజిల్లాలో ఈమధ్యన జర్గిన అత్యాచారముల వివరించుచూ, ఇప్పటికైనను ఇట్టిబిల్లు ఒకదానిని ప్రభుత్వము తెచ్చుట మంచిదనిరి. అహింసామార్గము దుర్జనుల దగ్గర చెల్లునా యని యడిగిరి. స్త్రీజన రక్షణకైన ఈబిల్లు అవసరమనిరి.

క్లబ్‌వాలాపతి స్త్రీలు తప్పక హోంగార్డులలో చేరవలెననిరి. యుద్ధకాలమున ప్రజలలో భీతిని పోగొట్టి పారిపోకుండా స్త్రీలు ఎ. ఆర్. పి. లో చేరి పనిచేసినయు, పురుషులతోసహా స్త్రీలకు హక్కులిచ్చి తప్పక హోంగార్డులలో చేర్చుకోవలెననిరి.

ఇబ్రహీంసాహెబ్‌గారు బిల్లును బలపరచుచూ ఆర్డినెన్సులయుగం ఆగస్టు 15 తో పోయినదనుకున్నామనియు, ఈబిల్లుకు ముందు ఆర్డినెన్సుకు అగత్యము లేదనిరి. శాంతిభద్రతలను నిలుపుటకు ముస్లింలీగ పార్టీ తోడ్పడునని రి. స్త్రీలను తప్పకుండా హోంగార్డులుగా నియమించవలెననిరి.

పసుమర్తిపిరభద్రస్వామిగారు హోంగార్డులబిల్లు సరియైన బిల్లుఅనిరి. పరిస్థితులు మించకుండా ఈబిల్లు తెచ్చుట యుక్తము గానున్నదనిరి. పరులపై దండయాత్రకు హింసామార్గమును అనుసరించకపోయినా పరాయివారు హింసామార్గమున దండెత్తి వచ్చినప్పుడు ఆత్మ రక్షణకు ఆయుధముల శిక్షణ అవసరమనిరి. ఇందుకు కాంగ్రెసు సంస్థ సమ్మతించెననిరి.

అబ్దుల్ లతీఫ్ ఫరూకీగారు క్రిందిసభలోనూ, పైసభలోనూ ప్రతిపక్షమువారు దీనిని బలపరచియున్నారనిరి. సాయుధ పోలీసుదళములలో ముస్లింల చేర్చుకొనుట లేదనియు, ఇందులోనైనా చేర్చుకుందురాఅని అడిగిరి. ఈ బిల్లు మైనారిటీలపై దండయాత్ర కాఅని అడిగిరి.

ముస్లింల ఇండ్లనూ, స్మశానములనూ గూడా శోధించిరనియూ, మృత్తికా ఆస్థికలు తప్ప ప్రభుత్వమునకు ఏమి దొరికెననిరి. కోడిని చంపుటకుకూడా కత్తిదొరకలేదనిరి. దేశభక్తులమనుచున్నవారిని అనుమానించుట తగదనిరి. తాము యూనియన్ పౌరులమని చెప్పుకొనుటకు గర్వించుచున్నామనిరి. కాని మైనారిటీల సందర్భమున కాంగ్రెసుపార్టీ విధానమేమని అడిగిరి.

జి. వెంకటరెడ్డిగారు ఆరు వారముల తర్వాత బదులు ఆరుమాసముల తర్వాతకు ఇచ్చుట మేలుగా దనిరి. సరిహద్దు జిల్లాలనుంచి ఒక్కొక్క వెయ్యిచొప్పున గాక కొన్నివేలు ఎందుకు చేర్చుకొనరాదనిరి. ఇది ప్రత్యేక కూటముగా ఉంచి పోలీసులు అడిగినపుడు సహాయం ఎందుకు ఇవ్వరాదనిరి.

ఆర్. సూర్యనారాయణరావుగారుప్రభుత్వము ఏది నిర్మించిననూ పోలీసులక్రింద ఎందుకు ఉంచవలెననిరి స్వచ్ఛందమైనసేవ అన్నపుడు స్వతంత్ర ప్రతిపత్తి ఉన్నగాని చాలమంది చేరకపోవచ్చునని రి. పోలీసువారు పిలచేసరికి రావలసిందేనా అనిరి.

సుబ్బరాయన్‌గారి సమాధానం

"మతాలెననుసరించి పార్టీలు ఉన్నంతవరకు వారిని అనుమానించకతప్పదు. అనుమాననివారణ మార్గము ముస్లింల చేతులలోనే ఉన్నది." అని మద్రాసు హోంమంత్రి డాక్టర్ సుబ్బరాయన్‌గారు మద్రాసు కౌన్సిలులో హోంగార్డుబిల్లు చర్చలకు సమాధానముగా చెప్పిరి.

"మతాలననుసరించి పార్టీలు ఉన్నంతవరకు వారిని అనుమానించకతప్పదు. అనుమాననివారణ మార్గము ముస్లింల చేతులలోనే ఉన్నది." అని మద్రాసు హోంమంత్రి డాక్టర్ సుబ్బరాయన్‌గారు మద్రాసు కౌన్సిలులో హోంగార్డుబిల్లు చర్చలకు సమాధానముగా చెప్పిరి.

గౌరవసభ్యుని మందలించుట

డా॥ బొల్లిని నారాయణస్వామినాయుడుగారు శాంతియేనా వీరి మార్గము? ఈ సేన పోరునా లేక పస్తుండునా, గుండ్లు పేల్చునా, నూలుతీయునా, ఇనుప కవచముల ధరించునా, గాంధీ-టోపీ బుడ్డి టెంబు ధరించునా అని అడిగిరి. దేశమునకు వచ్చిన స్వాతంత్ర్యమును నిలుపుకోనుటకు చర్చాగాక చర్చిల్ టాంకు అవసరమనిరి. మద్యనిషేధమంత్రి వీరికి నీరు ఇస్తారా, బ్రాంది ఇచ్చెదరా అని అడిగిరి. ఇది స్వచ్ఛందసేన ఎందుకు అనవలెను? సర్వదేశములు నిర్బంధ సైనికశిక్షణ ఇచ్చుచుండగా స్వచ్ఛందసేనలతో కూర్చుండరాదనిరి. గాంధీ టోపీలు కుక్కగొడుగులాగా తెలియునని నాయుడుగారు రసగౌరవసభ్యుని తలపై మొలవబోవని అధ్యక్షుడనిరి. నినదములు, విధానములు మారవలెననిరి. గాంధీకి జై, బ్రాందీకిజై అనుటతో పనిగాదనిరి. డాక్టరు సుబ్బరాయన్‌గారు అందుకు ఆక్షేపించగా నాయుడుగారు ఆ మాటను ఉపసంహరించుకొందుమనిరి. గౌరవ సభ్యుడు బిల్లునుగూర్చి మాట్లాడవలెనని అధ్యక్షులు మందలించిరి. తాము బిల్లునకే సంబంధించి మాట్లాడుచున్నామని గౌరవ సభ్యుడు ఉపన్యాసమును ముగించిరి.

డాక్టర్ సుబ్బరాయన్‌గారు ప్రజలు భీతిచెందిన ఏ ప్రభుత్వయంత్రము నడువదనిరి. సర్దార్ పటేల్ ఒక్కరూ మన అండనుండగా పరిహద్దు ప్రజ కెంతమాత్రము భయములేదని తాము హామీని చ్చుచున్నామనిరి. శోధనలకు ఉభయులూ కారణమే. విభజన సిద్ధాంతమే అనుమానమునకు కారణమైనది. నమ్మకములేక శోధనలు జరుగలేదు. మనప్రజలు అహింసా సిద్ధాంతమున సంప్రదాయముగా పెరిగినారని మంత్రిగారనిరి.

డా॥ నాయుడుగారు: మనవారా? పరిహద్దు పంస్థానములమాట?

డా॥ సుబ్బరాయన్: అక్కడిప్రజలు గూడా అంతే. ఇప్పుడు పోలీసులు ప్రజల పోలీసులైనారు. వారు తప్పచేసిన తమను నిందించవలెనని మంత్రిగారు కోరిరి. దేశములో అంతఃకలహములు వచ్చినప్పుడు ఇల్లనూ వాకిళ్ళనూ రక్షించుటకే హోంగార్డులు సంకల్పించబడెననిరి.

క్లాజువారీ చర్చలో పరిహద్దు జిల్లాలో నైన అన్ని కులాలవారిని నిర్బంధసేనగా చేర్చవలెనని డా॥ నారాయణస్వామిగారనగా డా॥ సుబ్బరాయన్‌గారు నిర్బంధ సేనకు తమ అంతరాత్మ ఒప్పుకొనదనియు, రాష్ట్రమందు అరాచకము వచ్చినగాని, నిర్బంధ సైన్యమును చేర్చుకోవలసిన అవసరము వచ్చినప్పుడు గాని నిర్బంధముచేయదలచుకోలేదనిరి. శాంతిస్థాపనే ప్రభుత్వ లక్ష్యమనిరి.

అశాంతి లేనిదే శాంతి లేదని డా॥ నాయుడుగారనిరి. హైద్రాబా



మీరు పాడే రూపాయల నోట్లలోని మలినము, క్రిములనుండి అపాయమున్నది!

తటుచు లైఫ్‌బాయ్‌తో మీరు కడుగుకొనండి!

లైఫ్‌బాయ్ సబ్బు

మలినములోని క్రిములనుండి మిమ్ములను రక్షించును

L. 97-111 TL

సారిడాన్

అన్ని నొప్పులను నిలుపును

10 Saridon BRAND ANALGESIC TABLETS

విల్స్

సిజర్స్

ఎంతో హాయిగా వుండే

సిగరెట్లు

10 సిగరెట్ల పెట్టె వెల 4 అణాలు. అమలులో వున్న చోట లోకల్ టాక్స్ అదనము.

★

W. D. & H. O. WILLS. BRISTOL & LONDON.

S/171

కంట్రోళ్ళ రద్దు

శ్రీ ఎస్. ఎస్ వరదాచారిగారి సమర్థన

తిరుపతి, జనవరి 16: స్థానిక శ్రీ వేంకటేశ్వర కళాశాల విద్యార్థిసంఘమువారి ఆధ్వర్యమున 'కంట్రోళ్లరద్దు' అను విషయమును చర్చించుటకు నిన్న ఒక సభ జరిగెను. శ్రీ ఎం. కృష్ణస్వామిగారు అధ్యక్షత వహించిరి. కంట్రోళ్లు అమలుజరుపుసమయమున దేశపరిస్థితి ఎట్లుండెనో, యిప్పుడును అట్లేయున్నదనీ, కంట్రోళ్లరద్దు వలన ధరలు ఎక్కువయిబ్బంది పడుదురనీ ప్రొఫెసర్ రామానుజంగారు వాదించిరి. శ్రీ ఎస్. ఎస్. వరదాచారిగారు పెనవాదమును నిరసించుచూ కంట్రోళ్లరద్దు చేయుటకుగాను గాంధిగారు చెప్పిన కారణములు ఆచరణయోగ్యముగా నున్నవని చెప్పిరి. ప్రభుత్వమే, గైతు ఏ రకపుపంట ఎంత వేయవలయునో నిర్ధారణచేయవచ్చుననీ, ప్రభుత్వము పంటను కంట్రోల్ చేయవచ్చుననీ, ధాన్యసేకరణ 'లెవీ' పద్ధతిలో, జరుగవచ్చుననీ వరదాచారిగారు చెప్పిరి. మరి కొంతమంది కంట్రోళ్లరద్దుకు అనుకూలముగాను, కొంతమంది వ్యతిరేకముగాను వాదించిరి. (స్వ. వి.)

రాష్ట్రంలో పరిస్థితి

గుడివాడ

గుడివాడ, జనవరి 21: రేషన్ తొలగించిన తరువాత వందలాది ప్రజలు ఇక్కడనుండి గుంటూరుజిల్లా మెట్టతాలూకాలకు బియ్యం తీసుకొనివెళ్లి అమ్ముచుండిరి. ఇక్కడ బియ్యపుబస్తా రు 50 లకు అమ్ముచున్నది. పంచదార పీశ రు 1-8-4 ధరకు విరివిగా దొరుకుచున్నది. కంట్రోళ్లు తొలగించిన తర్వాతహాయిగా నుంటిమని వీరి ప్రజలు చెప్పుచుండిరి.

ఒంగోలు

ఒంగోలు, జనవరి 21: రేషన్ రద్దు అయిన తర్వాత యిక్కడ బియ్యం రూపాయకు మూడు సోలలవంతున కొనవలసిన పరిస్థితి ఏర్పడినది. ప్రభుత్వం రవాణాపై నిషేధమునుకూడ రద్దుచేసిన యెడల రూపాయకు రెండు మానికలకుపైగా బియ్యము కొనగలమని ప్రజలు అభిప్రాయపడుచుండిరి.

యువజనకాంగ్రెస్ సర్వసభ్య సమావేశం

శ్రీ సూరపనేని రామశేషగిరి రావుగారి అధ్యక్షతను

బెజవాడ, జనవరి 20: ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ సర్వసభ్య సమావేశము శ్రీ సూరపనేని రామశేషగిరిరావుగారి అధ్యక్షతను యీనెల 10, 11 తేదీలలో యిక్కడజరిగెను. యువజన కాంగ్రెస్ పరిణామ దశలనుగురించి, ఉద్యమ వ్యాప్తి చేయవలసిన కృషినిగురించి సత్తి రాజారావు, వి. హనినారాయణ, జి. ఎల్. నరసింహారావు, బెంజిమన్‌గార్లు ఉపన్యసించిరి. తరువాత ఈ కింది తీర్మానములు చేయబడెను.

యువజన కాంగ్రెసు, రాష్ట్ర కాంగ్రెసు

యువజన కాంగ్రెస్ 1942 విప్లవములో వీరోచితమైన పాత్రవహించి ప్రజాదరణ పొందినది. అట్టి యువజన కాంగ్రెసును రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు రంగాగారు గుర్తించలేదు. ఇటీవల యువజన కాంగ్రెసు పేరుతో కొంతమంది ఏర్పాటు చేసి కిసాన్‌మజ్దూర్ ప్రజారాజ్యమే మా ఆశయమని తీర్మానించిన సంఘమును గుర్తించినట్లు రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గము తీర్మానము చేసినది. ఈ తీర్మానం కేవలం పక్షపాతబుద్ధితో చేయబడినట్లు యీసభవారు భావించుచుండిరి. హైదరాబాద్ ప్రజాపోరాటమును బలపరచుచును, కాశ్మీర్ విషయమై పాకిస్థాన్ ప్రభుత్వము అవలంబించుచున్న నైఖరిని ఖండించుచును తీర్మానించిరి. కొత్త సంవత్సరమునకు అధ్యక్షులుగా గారపాటి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి సూరపనేని రామశేషగిరిరావుగార్లు ఎన్నికైరి.

రాజకీయ తీర్మానం

కాంగ్రెసును ప్రజాస్వామ్య సామ్యవాదంవైపు మరలించాలని విశ్వప్రయత్నం చేయుచున్న కాంగ్రెసులోని అతివాద పక్షములను కాంగ్రెసునుండి దూరం చేయుటకు కృషిచేయుచున్న కొంతమంది నాయకులచర్యను యీ సమావేశం గర్హించుచున్నది. యువజనోద్యమంలో చీలికలు తీసికొని వచ్చుచున్న ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘచర్యలను ఈ సమావేశం నిరశించుచున్నది. కార్మిక కర్షక రాజ్యస్థాపనకు, దేశములో శాంతిభద్రతల నెలకొల్పుటకు తీవ్రమైన కృషిచేయవలసిందని యువకలోకమును యీసమావేశము హెచ్చరించుచున్నది.

'ఉపాధ్యాయులు సమ్మె చేయరాదు'

ఎం.ఎల్.ఎ. నాగప్పగారి హెచ్చరిక

ప్రాథమికోపాధ్యాయ మహాసభలో ప్రభుత్వపిధా విమర్శ

కర్నూలు, జనవరి 20: ఉపాధ్యాయులు వారికోర్కెలను సాధించుకొనుటకు సమ్మెచేయరాదని, ప్రభుత్వము అటువంటిదానిని జరుగుప్రదముగా ఎదుర్కొనుటకు శక్తికలిగియున్నదని హెచ్చరించుచూ వారు చట్టబద్ధమైన పద్ధతులద్వారానే వారి కోర్కెలను సాధించుకొనవలెనని శ్రీ ఎస్ నాగప్ప, (ఎం. ఎల్. ఎ అండ్ ఎం. సి. ఎ) గారు కర్నూలుజిల్లా ప్రాథమికోపాధ్యాయ మహాసభను ప్రారంభించుచూ చెప్పిరి. ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్, అధ్యక్షులు, శ్రీ సి. హెచ్. లక్ష్మయ్యగారు, తదితరులు వహించిరి. జిల్లాలోని అన్నిప్రాంతములనుండి చాలమంది ప్రతినిధులు మహాసభకు వచ్చిరి.

ఎన్. నాగప్పగారు మాట్లాడుచు ప్రభుత్వమువారు ప్రాథమికోపాధ్యాయుల కోర్కెలు న్యాయమైనవని గుర్తించుచున్నారని, కాని డబ్బులేదనుచున్నారని చెప్పిరి.

తెన్నేరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్, కార్యదర్శి వి. రామున్నిగారు గంటకుపైగా ఉపన్యసించుచూ, అనేకకాంగ్రెసు మహాసభలలో ఆమోదించిన ఆశయాలను చేతలలో అమలుజరుపనందుకు మద్రాసు ప్రభుత్వమును తీవ్రముగా నిరసించిరి. రాష్ట్ర, కేంద్రప్రభుత్వ మంత్రులు జీవితవ్యయము చాలా హెచ్చినదంటూ, అధికజీతం కొంటున్నారు. దానినే అనేక బాధలకు లోనవుతున్న తన ఉద్యోగులకు ఎందుకు అమలు జరుపకూడదు? అని ప్రశ్నించిరి. మంత్రులకు శాసనసభ్యులకు జీతములు హెచ్చించి వీరి ఉద్యోగులకు డబ్బులేదనడము అర్థములేనిదని. 100-కి 85 మంది నిరక్షరాస్యులున్నప్పుడు, దీనిని రూపుమాపుటకై వేసిన ప్రణాళికకు ప్రాముఖ్యమిచ్చియుండవలసినది. కాని మద్యపాన నిషేధమువల్ల కోట్ల కొలది ధనమును నష్టపోవుచు, నిరక్షరాస్యతను నిర్మూలించే ఉపాధ్యాయులకి డబ్బు లేదనుచున్నారు. మద్యపాన నిషేధము అప్రాముఖ్యమైనదని మా వుద్దేశ్యము కాదు. అందరు ఉద్యోగులవలెనే ఉపాధ్యాయులలో అందరు సమ్మెకనుకూలురు కాదు. కాని ఓటికనుకూడ ఒక హద్దున్నదని ప్రభుత్వము గుర్తించవలెను. మెహెరాండముల పద్ధతి ఫలించదు. "ప్పుడు ఇష్టములేకున్నను సమ్మెచేసే పరిస్థితులను కల్పించుచు, 'కాంగ్రెసుప్రభుత్వము' శాంతికి భంగము కలిగింపరానిదంటూ 144 సెక్షన్ విధించుచూ, బాష్పవాయువు, తుపాకిసుండ్లుకూడ ప్రయోగిస్తుంది. ప్రభుత్వము, తృప్తినందిన ప్రజల శాంతిని కోరుచున్నదా? లేక శ్మశానశాంతిని కోరుచున్నదా? ఉద్యోగులను సంతృప్తిపరచుట, ప్రాథమికోపాధ్యాయులకు జీవించుటకు కావలసిన కనీసవేతన మివ్వమని ప్రభుత్వమును కోరిరి.

అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. లక్ష్మయ్యగారు మాట్లాడుచు ఉపాధ్యాయులంతా తమ సంఘములో చేరి, తమ కోర్కెలను పిలిచితే శాంతియుతంగాను, తప్పనిసరియైతే అఖరుపద్ధతిగా సమ్మెచేసి సాధించుకొనుటకు సిద్ధముగా నుండవలెనని కోరిరి.

ప్రాథమికోపాధ్యాయులకు సెంట్రల్ పే కమిషన్‌వారి సిఫారసులప్రకారము జీతము లివ్వవలయుననియు, వివిధ మేనేజిమెంట్లను రద్దుచేసి, ప్రాథమికవిద్యనంతను ప్రభుత్వమే నిర్వహింపవలెననియూ, వెంటనే దేశమంతటా ఉచిత నిర్బంధ ప్రాథమికవిద్యను ఖచ్చితమైన పద్ధతులలో అమలుపరచవలెననియు, జాతీయ విద్యా విధానమును ప్రవేశపెట్టవలెననియు మద్రాసుప్రభుత్వమును కోరుచు తీర్మానించిరి.

ఈ సంవత్సరమునకు శ్రీ జి. సి. చెన్నారెడ్డిగారు అధ్యక్షుడుగాను, శ్రీ నీలం రామచంద్రయ్యగారు ప్రధాన కార్యదర్శిగను ఎన్నికైరి. (స్వ. వి.)

ఉపాధ్యాయుని ఆత్మహత్య

కర్నూలు, జనవరి 20: స్థానిక మునిసిపల్ హైస్కూలులో గణితము బోధించు ఉపాధ్యాయుడు కె. వెంకటస్వామిగారు నిన్న ఉదయము వారి ఇంటియందు కరిశము విషరేతముగ కాలి మరణించియుండిరి. ఈ సమాచారము తెలియుటతోడనే పోలీసులచ్చటికి వెళ్లిరి. వారి కళేబరము సమీపమున ఒక కిరసనాయిలు సీసా నిప్పుపెట్టె కనిపించెను. ఇంటిని సోదాచేయగా పోలీసులకు 3 లేఖలు కనిపించెను. అందు ఒకటి మనశ్శాంతి లేనందున ఈ ప్రపంచము విడిచిపోవుచున్నానని భార్యకును, మరొకటి సెలవు ఇవ్వవలసినదని ప్రధానోపాధ్యాయునికిని, మూడవది విద్యార్థులతో తనకున్నసంబంధము హాయిగవుండెనని తెలుపుచు విద్యార్థులకును వ్రాసెను. కిరసనాయిలు పోసుకొని, నిప్పంటించుకొని ఆత్మహత్యచేసుకొనెనని వళిపరీక్షలో పంచాయతీదారులు అభిప్రాయపడిరి. ఆయన జ్ఞాపకార్థము మునిసిపల్ హైస్కూలు నిన్న మూసివేసిరి. ఉపాధ్యాయబృందము నేడుసమావేశమై ఆయన మరణమునకు సంతాపము వెలిపుచ్చిరి. వెంకటస్వామిగారు ఈ పాఠశాలయందు 15 ఏండ్లుగ ఉపాధ్యాయులుగనుండిరి. భార్య ముగ్గురు కుమారులు గలరు. (స్వ. వి.)

రాజకీయబాధితులకు భూముల పంపకం

బెజవాడ, జనవరి 22: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘ కార్యదర్శిగారిట్లు వ్రాయుచుండిరి. రాజకీయబాధితులందరు భూములకొరకు తమ దరఖాస్తులను ఆయా జిల్లాకలెక్టర్లకు అందచేయవలసిందని ప్రభుత్వము ప్రకటించినప్పటికీ వారు దరఖాస్తులను మా కార్యాలయమునకు పంపుచుండిరి. రాజకీయబాధితులందరూ తమ దరఖాస్తులను ఆయా జిల్లాకలెక్టర్లకు పంపుచువారి ప్రతిని మాకుకూడ పంపవలసిందని కోరుచున్నాను.

ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభ

బెజవాడ, జనవరి 23: ఆంధ్రరాష్ట్రహిందూమహాసభకు ఈ సంవత్సరము తాను అధ్యక్షుడుగ, గుంటూరు రాజాగారుకార్యదర్శిగా ఎన్నికయియరని ఇడేసక్రమమయిన సంఘమని శ్రీ పండ్రంగి కేశవరావుగారు వ్రాసిరి.

ANHYDROUS AMMONIA

అన్‌హైడ్రస్ అమ్మోనియా

రెఫ్రిజిరేషన్, రసాయనిక, బైపరిశ్రమలకు, ఆల్వాయి వద్ద ప్రత్యేకమైన మా రసాయనిక పరిశ్రమలో ఉత్పత్తి చేయబడుచున్నది. దెరవరికి సిద్ధముగా నున్నది.

ఫెర్టిలైజర్సు & కెమికల్సు తిరువాన్కూర్ లిమిటెడ్., ఆల్వాయి.

(తిరువాన్కూరు స్టేట్‌లో స్థాపితము: మెంబర్ల లయబిలిటీ మితపరుచబడినది)

మేనేజింగు ఏజంట్లు:

శేషశాయి బ్రదర్సు, (తిరువాన్కూర్) లి॥

తిరువనంతపురం.

FACT

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

మీ వర్తకమును, పరిశ్రమలకు తోడ్పడుటకు మాకు సహాయముచేయండి.

సరుకులు దింపుటకు, ఎత్తుటకు, లోగడ అనుమతింపబడుచున్న కాలవ్యవధి, అనగా 9 పగటి గంటలు, దిగువ విధముగా మార్చబడినవి:

లోడింగుకు బండ్లు సిద్ధపరుపబడిన వేళ లగాయతు 6 పగటి గంటలు.

సరుకులు దింపుటకు బండ్లు సిద్ధపరుపబడిన వేళ లగాయతు 6 పగటి గంటలు.

లోడింగుకు వాగనులు ఎంత త్వరగా లభించునట్లు చేస్తే, అంత త్వరగా మీ సరుకులు వచ్చును. అందువల్ల మీరు సరుకులు దింపడము గాని, లోడింగుచేయుడము గాని, శీఘ్రముగా జరిపి రైల్వేలతో హృదయపూర్వకముగా సహకరించండి. దీనివల్ల వాగనులను హెచ్చుగా వాడుకొనవచ్చును.

భమిడిపాటి కామేశ్వరరావు రచనలు

11 సంపుటాలు సిద్ధముగా ఉన్నవి. ఒక్కొక్కటి ఒక్కొక్క రూపాయ ఇంకా ఇతరులవి సవలలు నాటకాలు కథలపుస్తకాలు చాలా ఉన్నవి. అన్ని బుక్ షాపులలోదొరుకును సరస్వతీపవర్ ప్రెస్ రాజమండ్రి.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్,

మద్రాసు.

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
చందాచేయబడిన మూలధనము	రు.	72,00,000
పిలువబడి, చెల్లించబడిన మూలధనము	రు.	53,00,000
రిజర్వు ఫండు	రు.	62,00,000

ఈ హెడ్డాఫీసులోను, దక్షిణ ఇండియాలో గల యీ బ్యాంకు యొక్క బ్రాంచీలలోను, మూడు మొదలు ఆరుమాసములవరకు రు. 10,000/-లు అంతకు పై మొత్తములకు దిగువ వడ్డీరేట్ల ప్రకారము సీజన్ డిపాజిట్లు తీసుకొనబడును:—

3 నెలలకు	సాలుకు	2¼%
4 & 5 నెలలకు	,,	2½%
6 నెలలకు	,,	2¾%

ఈ విధంగా తీసుకోబడిన డిపాజిట్లు 30 సెప్టెంబరు 48 తర్వాత నిలవయుంచనీయబడవు.

(బోర్డువారి అనుమతిని)

ఎం. గోపాలయ్యర్, కార్యదర్శి.

హార్లిక్స్ చైతన్యమును తిరిగి చేకూర్చును

ఒక రోజంతయు పనిచేసిన తరువాత అలసిపోవుట సహజమైనదే. అయితే ఎల్లప్పుడు అలసి నిర్బలులగుట సహజమైనదిగాదు.

మీరు పని కఠినముగా తోచును. మీరెల్లప్పుడు అలసి నిశ్శక్తులుగా నున్నట్లు తలచెదరు. త్వరలో కోపమును వహింతురు.

ఉదయమునగూడ అలసటతో కృంగినట్లనిపించుతో లేతురు. మీరు వ్యయపరచిన చైతన్యమును తిరిగి పూర్తిగా చేకూర్చుటలేదు.

మనము భుజించు ఆహారములోని సత్తువ నిచ్చు పదార్థములనుండి మనకు చైతన్యము చేకూరునని డాక్టర్లు చెప్పుదురు. కాబట్టి ఆహారపు పరిమాణముకన్న దాని యోగ్యత చాల ముఖ్యమైనది.

సరియైన చిల్లర ధర: రూ. 1-4-0

పాలిక పత్రికలు మీకు

మనము తిను ఆహారములో ఈ చైతన్యమును చేకూర్చు పదార్థములు తగు రూపములో లేకపోయినచో మనము చైతన్యము వ్యయపరచినంత త్వరగా తిరిగి చేకూర్చజాలము.

డాక్టరు చెప్పుచుండుట:

"ఆహారములోని సత్తువనిచ్చు పదార్థములలోటును పరిహరించుటకు హార్లిక్స్‌ను సేవించుడు. ఇది చైతన్యమును చేకూర్చు పదార్థములుగల చాల ఆహారము మరియు ఆరోగ్యమును పటుత్వమును యిచ్చును."

హార్లిక్స్ అతిత్వరలో అలసటను పరిహరించి ఆరుటకు, పనిచేయుటకు యథేచ్ఛగా చైతన్యమును చేకూర్చును. ప్రతి ఉదయము ఒక కప్పు హార్లిక్స్‌ను సేవించుడు.

హార్లిక్స్ క్రమతప్పకుండ సేవించిన మీచైతన్యమును వృద్ధిపరచును

హార్లిక్స్ ఎట్టి ఆహారము:—

గోధుమ, బార్లీ, కాక్కి, కలిగిన సత్తువనిచ్చు పదార్థములు తీసి మిగతాగల శుద్ధమైన ఆవుపాలలో కలిపి హార్లిక్స్ తయారు చేయబడినది. ఇది కేవలిష్టర్లకి, చైతన్యమును చేకూర్చుటకు కావలసిన అహార పదార్థములు కలిగిన పత్రములు కలిపిన ఆహారములో కలుపబడిన సంపూర్ణ ఆహారము. ఇది కంకణ మంత పుష్టికరమైనది.

H 710

Copyright: Horlicks Ltd.

నాణ్యమైన వస్తువ
కనిపెట్టుకొని వుండదగినది

మంచి వస్తువులు దొరకటము దుస్సాధ్యము. మేలిరకపు అసలు 'ధారివాల్' సరకులకొరకు జాగ్రత్తగా చూడాలి. కాని ధారివాల్ సరకులు—వెదకతగ్గవి. కారణము అది యీ దేశములో తయారయే వాటిలో గొప్పది. సప్లయిలు తక్కువగా వున్నా, దీనికు మందిటి సారిగా అడిగినప్పుడు ధారివాల్ కనుక దొరక్కపోతే నిరాశచెందకండి. ఉత్పత్తిని పెంచడానికి మిల్లులు చేయదగిన ఉత్తమ చేస్తున్నది. రేవాడాకు వీలైనప్పుడల్లా నష్టములు ప్లాస్టిక్సులకు సరిగా పంపబడుచున్నవి.

Dhariwal
WOOL-WEAR

ధారివాల్ కొరకు అడుగుతూ వుండండి.

లోపీలు*పర్ స్వెడ్‌లు*స్వీడులు*రగ్గులు*
దుప్పటులు * అల్లికపాతములు వగైరా.

న్యూ ఎగర్టన్ వులన్ మిల్స్, ధారివాల్, తూర్పు పంజాబు.

ఒంటె
మార్కు నమ్మకమైనది

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే — ఒంటె మార్కు వాడండి.
అది కల్తీలేనిది.



ప్రతివారూ దొరకును

J.H.C.

మూలవ్యాధి

"జీబర్టు పైల్‌గాన్" అన్నిరకముల మూలవ్యాధికి, రక్తస్రావముతో గాని లేకుండ గాని, ఎంతకాలమునుండి యున్నదైనా, ఆరంభదశలోనేగా, లోపలిని గాని బైటిది గాని, ఎటువంటిస్థితిలో వున్నను దానికి శాశ్వత చికిత్స యని సర్వదా అంగీకరింపబడిన అద్భుతమైనమందు. దీనిని లోపలికి సేవించవలెను. ఒక్కమోతాదే యింద్రజాలం వలె పనిచేయును. అదీ అన్నివిధముల నొప్పులను, దురదను, మంటను, చురుకును, చీము, నెత్తురు కారుట వెంటనే ఆపును. దీనిని మూడురోజులు వాడినంతనే ఎంత కఠినమైన మూలవ్యాధి, భగందరమైనను కుదుర్చును. ఆమోఘమైన ఈ "జీబర్టు పైల్‌గాన్" చికిత్సను వెంటనే ప్రారంభించి ఈ దుష్టవ్యాధినుండి శాశ్వతంగా విముక్తిచెందుము. జేనకు పేలమంది వాడి గుణమును పొందియున్నారు. ఈ మందు తప్పక పనిచేయును. ఖరీదు రు 10/-. పోస్టేజి 12 అణాలు. పెద్ద పెషిస్టులందరివద్దను దొరకును.

విశేషస్టులు : అప్పో అండ్ కో., 286, చైనాబజారు రోడు, మద్రాసు.

చిన్నగంజాంలో దొంగతనం

6 వేలరూపాయల సొత్తు తస్కరణ 6 గురి అరెస్టు

చీరాల. చిన్నగంజాంలో గత శుక్రవారం 16 రాత్రి జరిగిన చోరీసందర్భమునందు బేటపాలెం పోలీసువారు ఆరుగురిని ఇం. పీ. కో. 457, 380 సెక్షన్లక్రింద అరెస్టుచేసి రిమాండునిమిత్తము నిన్న ఈవూరి సబ్‌మేజస్ట్రీటుగారిముందు హాజరుపెట్టిరి.

చిన్నగంజాంలో ఈ 16వతేది రాత్రి చోరులు ఒకయింటికి కన్నము వేసి, వెండి సామాను, రొఖం, నోట్లు, చీరెలువగయిరారు 6,000/-ల కిమ్మతువరకు తస్కరించిరి. పోలీసువారికి రిపోర్టుయివ్వగా వారుదర్యాప్తుచేసిరి. ఒకముద్దాయివద్ద రు150లకుకరెన్సీ నోట్లు అనుమానముమీదపట్టుకొనిరి. ఆరుగురు ముద్దాయిలనుఅనుమానముమీద అరెస్టుచేసి బాపట్ల సబ్‌జయిలులో రిమాండుచేయబడిరి. చీరాల పోలీసుసర్కిల్ ఇన్‌స్పెక్టరు, బేటపాలెంపోలీసుసబ్‌యిన్‌స్పెక్టరుగారు ఈ కేసు విషయంలో దర్యాప్తు గావించుచున్నారు.

సాముదాయక జరిమానాల వాపసు

చీరాలడిప్యూటీ తహశీల్‌దారుగారు ఇచ్చుటవాపసు ఇవ్వవలసిన సాముదాయక జరిమానాలు రు 68,886లకు, యిప్పటివరకు 59691లు యిచ్చివేసిరి. (స్వ.వి.)

కొత్తగూడెంలో అరెస్టులు

కొత్తగూడెం, జనవరి 22: వరంగల్లు జిల్లా ఇల్లెందుతాలూకా కొత్తగూడెంలో 21-వ తేది మధ్యాహ్నము అచ్చటి ఆంధ్రకేసరి గ్రంథాలయ కార్యదర్శి నుల్లాది రామమూర్తిగారిని, కాంగ్రెసు ఉద్యమంలో పనిచేస్తున్నారనే నెపంమీద, పోలీసులు అరెస్టుచేసిరి. ఇదే కారణమున భారతసమాఖ్య పౌరుడు శాఖమూరి వెంకటరామయ్యగారిని అరెస్టుచేసి సుధీర తాలూకా సదాశివుపేట గ్రామమందు, తెవీచెల్లించ నిరాకరించినందున ఇత్తెహాద్ వాలంటీర్లు, 7 పుట్ల వరిగడ్డిని దగ్ధంచేసిరి.

నిజాంప్రభుత్వం దమననీతిని నిరసిస్తూ, సుధీర తాలూకా యందలి వెంకాపురం, కందుకూరు, చిలుకూరు, మొదలగు గ్రామాలకు చెందిన 6 గురు గ్రామోద్యోగులు తమ పదవుల రాజీనామాలిచ్చిరి.

సామర్లకోట, వాల్తేరు మధ్య అదనపు రైళ్లు

నర్సాపురం డివిజిన్ రైల్వే ప్రయాణీకుల సంరక్షణ సంఘ తీర్మానం

నర్సాపురం, జనవరి 19: సామర్లకోట వాల్తేరుల మధ్య అదనంగా రైళ్లను నడిపించి ప్రయాణీకుల యిబ్బంది తీర్చవలసిందని రైల్వే అధికారులను కోరుచూ గతవారంలో యిక్కడజరిగిన నర్సాపురం డివిజిన్ రైల్వే ప్రయాణీకుల సంరక్షణ సంఘ సమావేశములో తీర్మానించిరి. శ్రీ జి. శ్రీ హరిగారు అధ్యక్షతవహించిరి. రైల్వే శేట్లను పెంచివప్పటికీ రైల్వే అధికారులు యింతవరకు ప్రయాణీకుల కెటువంటి సౌకర్యము కలుగజేయు లేదనీ, ప్రయాణీకులకు వసతి సౌకర్యములను కల్పించవలసిందనీ రైల్వే అధికారులను కోరుచూ తీర్మానించిరి. నర్సాపురం, కాకినాడ ప్యాసింజెరు బండిని, ఒంగోలు, కాకినాడ ప్యాసింజెరు బండిని వాల్తేరు వరకు నడిపించి ప్రయాణీకుల యిబ్బందిని తొలగించవలసిందని రైల్వే అధికారులను కోరుచూ తీర్మానించిరి.

ప్రభుత్వ విరాళాలు: కమిటీ గ్రంథాలయాలు

పడమటిలంక, జనవరి 23: ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీపాతూరి నాగభూషణంగారు రిట్లు వ్రాస్తున్నారు: 1947-48 సంవత్సరము మదరాసు ప్రభుత్వమువారు గ్రంథాలయాలకివ్వ నిర్ణయించిన గ్రాంటులవివరాలు ప్రకటించి బాదాపు మూడు నెలలు కావస్తున్నది. మునిసిపాలిటీలకు, జిల్లాబోర్డులకు, సహకార సంఘాలకు, ఇతర ప్రయోజకపు సంస్థలునడిపే గ్రంథాలయాలకు గ్రాంటులను పంచుతూ ప్రత్యేకం ప్రకటించిన జీ. వో. కాపీలు అన్ని గ్రంథాలయాలకు విడివిడిగ వెంటనే పంపని కారణంచేత యిప్పటివరకు కమిటీ గ్రంథాలయాలవారికి ఈ విషయమైన భోగట్టా తెలియలేదు. అప్పుడే జనవరి నెల ఆఖరు కావస్తోంది. మార్చి 31 వ తేదీ లోపలనే గ్రంథాలయాలు తమ విరాళాలను తీసుకోవలసివుంది. కాబట్టి స్థానిక విద్యా శాఖాధికారులు ఈ విషయంలో తగినశ్రద్ధ గైకొని త్వరత్వరగా తమపనుల నెరవేర్చునియు, ఇక ముందుసుండి ప్రభుత్వమువారు అనవసరమైన జాగుకు కారణభూతమైన విధానానికి స్వస్తిచెప్పి పనులు చురుకుగను, తక్కువ వ్యయప్రయాసలతోను జరుగునట్లు యేర్పాటు చేయుదురని యాశ నమ్ముచున్నాను.

ఆంధ్రరాష్ట్ర ముస్లిం మజ్లిసు రద్దు

ముస్లిము లందరును కాంగ్రెసులో చేరవలెనని కార్యదర్శి విజ్ఞప్తి

నిడదవోలు, జనవరి 21: లక్నోలో జరిగిన ముస్లింలసభలో తీర్మానించిన ప్రకారం సభాధ్యక్షులు మౌలానాఅబుల్ కలాం ఆజాద్‌గారు వివిధ రాష్ట్రములకు చెందిన 85 గురు ప్రతినిధులుగల ఒక కేంద్రసంఘమును ఏర్పాటుచేయుచు, అందు ఆంధ్రరాష్ట్ర ప్రతినిధిగ ఎ. సలాంసాహేబుగార్ని సభ్యుడుగా కోసుకొనిరి.

సలాంసాహేబుగారు ఆంధ్ర రాష్ట్ర ముస్లిం మజ్లిస్ కార్యదర్శి. వారి సందర్భమున ఈదిగువ ప్రకటనచేసిరి;

"లక్నోలో జరిగిన ముస్లిం సభను పురస్కరించుకుని ఆంధ్ర రాష్ట్రములోని ముస్లిం మజ్లిసు సంఘం రద్దు అయినది. దానికనుబంధంగావున్న జిల్లా, తాలూకా గ్రామ సంఘాలు కూడా రద్దు అయినవి. సదరు సంఘములలోని సభ్యులందరూ అఖిలభారత కాంగ్రెసు సంఘంలో చేరవలసినదిగా విజ్ఞప్తిచేయుచున్నాను. ఆంధ్ర దేశములోని ముస్లింలీగ్‌లోని సోదరులందరూకూడా ముస్లింలీగ్ నుంచి రాజీనామా యిచ్చి కాంగ్రెసులో చేరవలసినదిగా కోరుచున్నాను." స్వ. వి.

భాషా ప్రయుక్త రాష్ట్ర పునర్నిర్మాణం

వంగరాష్ట్రప్రజల కోర్కె

కలకత్తా, జనవరి 25: బీహార్, ఒరిస్సా రాష్ట్రములలో బెంగాలీభాష మాట్లాడే ప్రాంతములను పశ్చిమబెంగాల్‌లో కలిపి వేయవలెననే విషయం చర్చించటానికి ఇక్కడజరిగిన ఒక సమావేశంలో తుషార కాంతిఘోష్ ప్రసంగిస్తూ, వైజ్ఞానిక, సాంఘిక, భాషా, ఆర్థికసంబంధాల నాధారంగా చేసుకొని రాష్ట్రములు నిర్మింపబడవలెనన్నారు.

"బ్రిటిష్‌ప్రభుత్వం ఈవిషయాల నలక్ష్యంచేసి అడ్డగోలుగా రాష్ట్రాలు నిర్మించింది. కాంగ్రెసు ఇప్పుడు ప్రభుత్వానికి వచ్చింది గనక, భాషారాష్ట్ర నిర్మాణం కాంగ్రెసు కార్యక్రమంలో ఉన్నది. గనకా ఈ కృత్రిమరాష్ట్ర విధానం పోవాలి" అని ఘోష్‌గారు అన్నారు.

నూతన బెంగాల్ సంఘాధ్యక్షుడు యన్. కె. గంగూలీ మాట్లాడుతూ, మాన్‌భూమ్, సింగ్‌భూంలో భాగాలు, సంతాల్ పరగణాలు, హజారీబాగ్, రాంచి, బీహారులోని పూర్ణియా సైకేల సంస్థానం అన్నీ గూడ బెంగాలీభాష ప్రాంతాలు గనుక వీనిని పశ్చిమ బెంగాల్‌లో కలుపవలెనన్నారు.

కేంద్ర 'జాతీయరక్షణ' నిధి

న్యూఢిల్లీ, జనవరి 23: అత్యవసర పరిస్థితుల్లో వినియోగ పడేందుకుగాను, ఒక 'కేంద్రరక్షణనిధి' యేర్పాటు చేయబడింది. దీనికి 'ప్రధాని జాతీయరక్షణనిధి' అని పేరుపెట్టారు. ప్రస్తుతానికి దీనిని పాకిస్థాన్‌నుంచి వచ్చిన కాందిశీకుల పునరావాసకరణకు ఉపయోగపరుస్తారు.

ఇండియా ప్రభుత్వ ప్రధాని, ఉపప్రధాని, ఆర్థికశాఖామంత్రి, జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు, కాంట్రాక్టర్స్ ప్రతినిధులు, భారత వాణిజ్యసంఘ ప్రతినిధులు యీ నిధిని వినియోగపరుస్తారు. విరాళాలు పంపదలచుకొన్నవారు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (న్యూఢిల్లీ)కి పంపవచ్చు.

మద్రాసు రేడియో

బుధవారం జనవరి 28

మద్రాసు, 2. ఉదయం 7-0 స్వాగతం 7-10 తెలుగులో వార్తలు. 7-20 శాస్త్రులు. 7-30 శారద హరిహరన్ వీణ. 8-0 ఇంగ్లీషులో వార్తలు. 8-15 రికార్డులు 8-30 యస్. రత్నమ్మ 9-0 ముగింపు.

మధ్యాహ్నం 12-30తమిళ కార్యక్రమం 1-30 ఇంగ్లీషులో వార్తలు. 1-40 రికార్డులు. 2-0 గోటువాద్యం 2-5 తెలుగులో వార్తలు. 2-10 గోటువాద్యం 2-15 హైస్కూళ్ళకు 2-45 రికార్డులు 3-0 ముగింపు.

సాయంత్రం 4-0 స్త్రీలకు (ఇంగ్లీషు) 4-30 రికార్డులు. 5-0 ముగింపు.

సాయంత్రం 5-30 పి. హయగ్రీవాచారి 6-0 ఇంగ్లీషులో వార్తలు. 6-10 స్థానిక ప్రకటనలు. 6-20తమిళయాళంలో వార్తలు 6-30 గ్రామస్థులకు హరిజనోద్ధరణ, వసతి సదుపాయాలు. స్థలపురాణం—నాగార్జున కొండ. 7-15 తెలుగులో వార్తలు. 7-30 మధ్యవిశేషం 7-45 తమిళప్రసంగం 8-0 వీణర జ. రుక్మిణీనాథశాస్త్రి నాటిక. 8,30 యస్. యస్. మణిభాగవతార్ 9-0 ఇంగ్లీషులోవార్తలు. 9-15 వయోజనవిద్య ఇంగ్లీషుప్రసంగం 9-30 రికార్డులు. (మద్రాసు 1 లో బి. బి. సి. వార్తలు) 9-40వీణ. 10-0 రికార్డులు. 10-30ముగింపు.

వృత్తి విద్యల వ్యాప్తి

నిపుణులెందరు కావాలో విచారణ

మదరాసు, జనవరి 25: సాంకేతికలు ఎడ్యుకేషనుబోర్డు ప్రథమసమావేశం విద్యాశాఖమంత్రి టి. ఎన్. అవినాశిలింగం చెట్టిగారి అధ్యక్షతను నిన్న మధ్యాహ్నము కౌన్సిలు మందిరమున జరిగినపుడు, యీ రాష్ట్రములో వృత్తి విద్యావ్యాప్తికి వచ్చే అయిదు సంవత్సరములలో ఎంతమంది నిపుణులు తదితరులు అవసరమో తెలిసికొనుటకు ఒక ఉపసంఘమును నియమించిరి. సభకు రైల్వేల చీఫ్ ఇంజనీరులు, మరమ్మతుశాఖామంత్రి భక్తవత్సలంగారు, ఇంజనీరింగుశాఖ అధికారులు, మదరాసు విశ్వవిద్యాలయం ప్రతినిధి, అందరు బోర్డు సభ్యులే హాజరయ్యిరి.

విద్యాశాఖ మంత్రిగారు ముందుగ ఉపన్యశించుచు, భారత దేశాభివృద్ధికి పరిశ్రమల అభివృద్ధి చాల అవసరమనియు, అందుకుతగిన సాంకేతికవృత్తి విద్యావ్యాప్తి యుండాలనియు, అందుకై యెంతమంది నిపుణులు అవసరమో, యిపుడున్న వృత్తి విద్యావిధానం ఉపయుక్తంగా నట్లు మార్చాలో యీ బోర్డువారు యోచించి శిఫార్సు చేయాలనిరి.

"మునిసిపాలిటీలు లోకలు బోర్డులు కూడ టెక్నికలుఉద్యోగులు దొరక్క అవస్థపడుచున్నవి. మనరాష్ట్రంనుండే యితర రాష్ట్రాలవారుగూడా వివిధ వృత్తి విద్యా నిపుణులను కోరుచున్నారు. సైన్యానికి యీ రాష్ట్రంనుండే యెక్కువమంది టెక్నిషియన్లు చేర్చబడిరి. కనుక యీ గిరాకీ అంతా ఆలోచించి తగినంతమంది తయారుచేసే విధానం ఆలోచించాలి.

"సెకండరీ విద్యావిధానం మార్చదలచితిమి. అందులో పలువురు వృత్తివిద్యాయతకు తగినవారు తయారుకాగలరు. డిగ్రీలుగల వారు, పైసెంషియేట్లు, ఆర్టిజనులు అనుమానుడు తరగతుల వారిని పరిశ్రమలకు పనికి వచ్చువారిని తయారుచేయాలి.

"వివిధవృత్తి విద్యార్థులు పరిశ్రమలందు నేర్చుకునే అప్రెంటిసులుగా పనిచేయుటకవకాశమిచ్చు అప్రెంటిసుబిల్లు తయారు చేసి ప్రభుత్వంప్రకటించెను. దానిపైపారిశ్రామికులు తమ అభిప్రాయంతెలిపి, యీ వృత్తి విద్యావ్యాప్తికి ప్రభుత్వానికి తోడ్పడవలెనని" మంత్రిగారు తెలిపిరి.

తరువాత సభ్యులు మంత్రిగారి సూచనలను చర్చించిరి. రాష్ట్రంలో యిపుడు తయారగుచున్న వివిధవృత్తుల పాఠశాలలందలి పట్టభద్రులసంఖ్యలను తెలుసుకొనిరి. వచ్చే ఐదేండ్లలో ఎందరునిపుణులు కావాలో విచారించి తెలుసుకొనుటకు ఒక ఉపసంఘం నియమింప తీర్మానించిరి. ఉపసంఘ సభ్యులను మంత్రిగారే ఎంచెదరు. అప్రెంటియసు బిల్లుప్రకారం వివిధ పరిశ్రమలు, కొందరు విద్యార్థులకు శిక్షణ యొసంగవలెనని తీర్మానించిరి. కాని వారికి పరిశ్రమల యజమానులు జీతం యివ్వాలో అక్కరలేదా అనువిషయంపై చర్చనాయిదా వేసిరి. ఉపసంఘనివేదిక వెలువడువరకు గ్రాంతసంస్థలు స్థాపించకూడదని నిశ్చయించిరి.

ఉద్యోగుల మార్పులు

ఎస్. జి. అప్పారావునాయుడుగారు, కెనలుపు పెంటు అసిస్టెంటు కార్యదర్శి పదవు రద్దుచేసుకొని పనిలో ప్రవేశింపకోరబడిరి.

టి. జగన్నాథంగారు, అసిస్టెంటుఇంజనీరుగా నియమింపబడిరి.

సి విజయరాఘవనుగారు, వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరక్టరుగ నియమింపబడిరి.

ఎన్. సుబ్బారావుగారు, కాకినాడ ఇంజనీరింగు కాలేజి ఇన్‌స్ట్రక్టరుగ నియమింపబడిరి.

సి. ఆర్. శ్రీనివాసయ్యంగారు, బాపట్ల ప్రిన్సిపాలు వ్యవసాయశాఖ డిప్టీడైరక్టరుగ నియమింపబడిరి.

ఎం. ఎం. సదరినాథనుగారు తుంగభద్రప్రాజక్టు స్పెషలు డిప్టికలక్టరుగను, ఇ. ఎన్. నాగేశయ్యగారు మదరాసు కలక్టరు పెర్సనలు అసిస్టెంటుగను నియమింపబడిరి.

టి. చక్రపాణిగారు ధోను రిసెన్యూ డివిజనలు ఆఫీసరుగ నియమింపబడిరి.

యు: ఎస్. ఏ. కెమేరా రు. 19/8



శక్తివంతమైన లెన్సుఅమర్చినది. వాడటం సులభం. చేతకానివారు గూడ మంచి ఫోటోలు తీయవచ్చును. తీరుబడికాలంలో బాగా డబ్బు సంపాదింపవచ్చును. కేసు, ఇన్‌స్ట్రక్షన్సుతో ఖరీదు రు. 19-8;16 ఎక్స్‌పోజర్ల రోలు రు. 1-12 అధికం. పోస్టేజి రు 1-2. గ్యారంటీ యివ్వబడును. తేలా ఖరీదు వాపసుచేయబడును.

YOUNG INDIA WATCH CO.,
Post Box No. 6744, Calcutta.

when time tells..

the choice is Cyma

for loyalty & beauty
LUND & BLOCKLEY LTD
150 ESPLANADE ROAD BOMBAY

ఉత్తమ పమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర

పాల్కురికి సోమనాథకవి రచించిన ఉత్తమ ద్విపద కావ్యము. దా॥ చిలుకూరి నారాయణరావుగారిచే పరిష్కరింపబడినది. దీక్షా, శుశ్రూషణ, వాద మహిమ, పర్వతములను అయిదు ప్రకరణములను ఒకే సంపుటమున గలవు. ఇంత నిర్దుష్టముగ ఈ గ్రంథము విడివర కెవ్వరును ప్రచురించి యుండలేదు. నారాయణరావుగారు రచించిన అమూల్యమైన టీకతో కూడ గలదు.

వెల రూ. 5-0-0
పోస్టేజి రూ 1-4-0.

ఆంధ్రగ్రంథమాల పో. బా. 212, మద్రాసు

మీకు సౌకర్యంగా మీరు
ప్రయాణములు
సాగిస్తుంటే

బర్మా-షెల్
ఏవియేషన్ సర్విస్

హిందూ దేశమంతటను తిరుగు ఏర్పాటులతో యీ దేశమందు ప్రారంభమయిన మొదటి ఏవియేషన్ సర్వీసు అని మీకు జ్ఞప్తికివస్తుంది. ఇప్పుడు మేము హిందూదేశములోను, పాకిస్థాన్‌లోను గల ముఖ్యమైన ఎయిర్ లైన్సు ద్వారా సేవచేస్తున్నాము.

విమాన మార్గములు
నమ్మి సేవ

బర్మాషెల్ ఆయిల్ స్టోరేజ్ & డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటైనది.) ఏజంట్లు.

అజీర్ణమా?

మీరు తెలుసు కొనవలసిన

దిదిగో

అజీర్ణమూ పేగులోని అధికాపు మంవల్ల వచ్చి వుండవచ్చును. ఇది తరచు కడుపుబ్బరము, గుండెమంట ఇతర ఉదర వ్యాధులకు దారితీయును. మీకు కావలసిం దల్లా బిస్మాగ్-పంటి నమ్మకమైన మందు. ఎందువల్లనంటే దానికి ఆస్థం సమపరచే గుణంవుంది. కడుపులోని వ్యాధులతో బాధ పడేవారికి బిస్మాగ్ శిఫారసు చేస్తాను. మీరు తమవాళ్ళనే ఉపయోగించి చూడండి. మీరు నిమిషాల్లో మీకు స్వస్థతనుంచేకూరుతుంది.

పొడరుగాను, బిళ్ళలుగాను, అందరు కెమిస్టులవద్దను స్టోరులలోను దొరకును.

మీకు కావలసినది BISMAG బిస్మాగ్

సోల్ ఏజంట్లు:

జాఫే మానర్సు & కో లిమిటెడ్.,

బొంబాయి-కలకత్తా-మద్రాసు-లాహోరు.

ప్రకటన

యు. కే. బ్రాండు దుంపల పిండిని ఉపయోగించుడు.

ఆహారపదార్థములకు బిస్కట్లకు రొట్టెలు, పేస్టు మొదలగువాటికి "యు. కే. బ్రాండ్" దుంపల పిండిని ఉపయోగించుడు. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

యు. కే ఎం. సుల్తాన్‌పేట, ఈరోడ్డు.

కావలెను

పంచదార పంపకము

ప్రతి పట్టణములోను సోల్ స్టాకిస్టులుగా నియమింపబడుటకు సమర్థత గల వర్తకులనుండి ఒక పెద్ద చక్కెర ఫ్యాక్టరీ వారు దరఖాస్తులను కోరుచున్నారు. వివరములకు బాక్సు నెం 5/156 C/o ఆంధ్రపత్రిక, మదరాసు.

కావలెను

కర్నూలు మునిసిపాలిటి

కర్నూలు మునిసిపల్ హైస్కూలులో భాషయందు ఉద్యోగమునకు తెలుగు తెలిసిన మాథమాటిక్సు ఎల్. టి. గాని, బి. యిడి గాని కావలెను. స్కేలు రు. 75-5-145 లు. వయసు, కులము, అర్హతలు, పున్నయెడల లోగడ అనుభవము తెలియపరచుచు దరఖాస్తులు దిగువ సంతకముదారునకు 6-2-48 లోగా చేరునట్లు పంపవలెను.

కమీషనరు.

మలబద్ధకమునకు గులాబీ ప్రభ

శరీరారోగ్యమునకు రక్తశుద్ధి అత్యవసరము. నిత్యము విరేచనము సాఫీ కానిచో రక్తముచెడి అనేక వ్యాధులు కలుగును. మా "గులాబీ ప్రభ" కొన్ని దినములు నిత్యమురాత్రి పడుండబోవునప్పుడు తినినచో ఉదయమే కాలవిరేచనము సాఫీ యగును. శరీరమునకు హాయి నిచ్చును. ఇందు నేపాళము మొదలగు తీవ్ర పదార్థములు చేరియుండలేదు. పథ్యం లేదు. వీసా రూ. 3/- పోస్టుఖర్చు 12 ఆణాలు వేరు.

చరకాశ్రమం - ఆయుర్వేద ఫార్మసీ 149పార్కురోడ్డు - - - బెజవాడ

ప్రత్యేక తగ్గింపు ధర రు 14/12.



నెం. 376

స్విస్ మేడ్ బొమ్మలో చూసినమాదిరి ఆకారం క్రోమియం కేసు. 2 ఏళ్లు గ్యారంటి ధరరాళ్ళు లేనిది. గుండ్రం లేక చతురము 14/12 గోల్డు ప్లేటెడ్ కేసు ... రు 20/--
4 రాళ్ళు బల్లపరపు ఆకారము రు 24/--
5 రాళ్ళు డిటో చిన్నరకం రు 30/--
15 రాళ్ళు డిటో (కంట్రోలు ధర రు 46/12) ఇప్పటి ధర రు 37/--
మధ్య సెకండ్లముల్లుగల ఏవాచీ అయినా రు. 5/- అదనము. పోస్టేజి రు. 0-12-0.

YOUNG INDIA WATCH CO., Post Box No. 6744, Calcutta.

Edited, Printed & Published by S, Sambhu Prasad, at the Andhra Patrika Press, No, 7 Thambu Chetty st Madras

సహకారతత్వాన్ని వ్యాప్తిచెయ్యాలి

దేశక్షేమానికై ప్రధాని సూచనలు

చెన్నపట్నం, జనవరి 25: "సహకారతత్వాన్ని ప్రజల్లో బాగా వ్యాప్తి చెయ్యాలి. ప్రజాహిత కార్యాల నన్నింటిని సహకారపద్ధతులద్వారా చేస్తే దేశం సుఖపడగలదు. వ్యవసాయంలో, వ్యాపారంలో, పరిశ్రమల్లో,—అన్ని కార్యక్రమాలనూ సహకారపద్ధతులపై నడిపించవచ్చు. అప్పుడు ప్రజలకు సరైన సౌకర్యాలు అమరిపోతాయి. ప్రభుత్వపు పనికూడా తేలికవుతుంది. అనేక అభివృద్ధి కార్యక్రమాల్ని నడపటానికి ప్రభుత్వానికి వీలు చిక్కుతుంది" అని ప్రధాని శ్రీ ఓమందూరు పెదరామస్వామిరెడ్డి ట్రిప్లికేన్ అర్బన్ కోఆపరేటివ్ సొసైటీయొక్క హెడ్డాఫీసు భవనానికి రాయపేటలో నేటి ఉదయం శంఖుస్థాపన చేస్తూ అన్నారు.

శంఖుస్థాపనమహోత్సవానికి శ్రీ టి. బాలసుందరం ముదలియారు అధ్యక్షత వహించారు. శ్రీ బాలసుందరం అతిథుల్ని ఆహ్వానించిన తర్వాత సొసైటీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ టి. వి. వెంకటాచారి సొసైటీ చరిత్రను సంక్షిప్తంగా వివరించారు.

శ్రీ రామస్వామిరెడ్డిమాట్లాడుతూ ప్రజాజీవితానికి అవసరమైన అన్నిశాఖల్లోనూ అవి నీతి ప్రబలిపోయిందన్నారు వ్యాపారంలో, పరిశ్రమలలో ధూర్తస్వాములు పనివారల్లో ఉద్యోగులలో, చివరకు ప్రభుత్వంలో, అన్నిటిలోనూ అవి నీతే ప్రధాన కార్యక్రమమైనదన్నారు. మన సంస్కృతియొక్క గొప్పతనాన్ని మనం మరిచిపోయాం. సహకార జీవనం గడపటం అవసరమని ప్రధాని అన్నారు.

తెలుగుఉపాధ్యాయులకు మనవి

మదరాసు, జనవరి 25: ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు యిట్లువ్రాయుచున్నారు.

మదరాసునగరపు పాఠశాలలలో తెలుగు చదువుల అభివృద్ధినుగురించి ఆలోచించుట అత్యవసరము. కాబట్టి, తెలుగుభాషాయందభిమానముండే నగరములోని ఉపాధ్యాయులందరిని ఒకచోట సమావేశపరచవలెనని సంకల్పించినాము. మా వద్ద అందరి చిరునామాలు లేవుకాబట్టి ఈ విషయమునందు శ్రద్ధగల సోదరులు, తమ తమ చిరునామాలను వెంటనే మా కార్యాలయమునకు 84 సిడెనుహామ్సురోడు, పేపేరీ పంపవలసినదని ప్రార్థిస్తున్నాము. యిదివరకు జరిగినట్టి ప్రయత్నాలకును, నేటి ప్రయత్నానికిని చాల భేదమున్నది. నేడుమనము స్వతంత్రులము, మన విద్యామంత్రి మద్రాసు నగరములో తెలుగుతమిళములకు రెండూ ప్రాంతీయ భాషలేయని శాసించినారు. కాబట్టి పాఠశాలలలోను, మునుపటికంటె యిప్పుడు యెక్కువగా ఆవకాశము తెలుగునకు కలుగుచూ యుండేటట్లు తెలుస్తున్నది. ఇట్టి తరుణములో తెలుగు మాతృభాషగాగల మనము శ్రద్ధవహించి పనిచేయకపోతే తప్పు ఇంకొకరది కాజాలదు.

కాబట్టి మిత్రులందరూ తగిన ఉత్సాహముతో ప్రయత్నానికి దోహదం చేయగలరని ఆశిస్తున్నాము."

చెన్నపురి తమిళులదేనని మంత్రి డా॥ సుబ్బరాయన్ వాదన

చెన్నపురి, జనవరి 25: చెన్నపట్నం తమిళులదేనని చెప్పుచూ, ఏ సరిహద్దు నిర్ణాయక సంఘమైనా తమ అభిప్రాయంతో ఏకీభవించక తప్పదని మద్రాసు హోంశాఖామంత్రి డా॥ సుబ్బరాయన్‌గారు నిన్న సాయంకాలం తిరువళ్ళిక్కేణి హిందూ హైస్కూలులో పాఠశాలోపకవితరణ సందర్భంలో ఉద్ఘాటించినారు. అయితే చెన్నపట్నం తమిళులకే చెందినప్పటికీ, విద్యాలయాలలో ఇతరభాషలవారు కూడా వారి మాతృభాషలను నేర్చుకొనే అవకాశం ఉండవలెననిరి.

యువకులు దేశగతుణ సైన్యంలో చేరవలసిన అవసరాలాన్నిగురించి ప్రసంగించుచూ భారతదేశం ఎన్నడూ పరదేశాలదురాక్రమణకు పాల్పడలేదు. స్వరక్షణ నిమిత్తం సిద్ధపడవలసిన అవసరమున్నదనీ, ప్రపంచంలో ఇంకా దురాక్రమణకు పాల్పడే దేశాలున్నవనీ చెప్పిరి.

బాలభటులకు గవర్నరు సలహా

మదరాసు, జనవరి 25: చన్నరాష్ట్రి బాలభటులు బాలికాభటుల సంఘం రజతోత్సవమునకు అధ్యక్షత వహించిన గవర్నరు సర్ ఆర్చిబాల్డు నైగారు, నిన్న చెన్నలకు పార్కులో భారతదేశ భావిభాగ్యోన్నతి యువకులచేతిలోనేయుంది వికమత్యంకలిగి అవకాశం జారనిడువక వీలయినంతసేవచేయుమని హెచ్చరించిరి.

సభకు ప్రారంభోపన్యాసము కమిషనరు డా॥ సర్. ఎ. ఎల్. మదల్యారు, కోదండరామ మదల్యారు, మేయరు డా॥ యు. కృష్ణరావు మున్నగువారువచ్చిరి. బాలభటుల విన్యాసములు జరిగెను.

గవర్నరుగారు యిట్లు ప్రసంగించిరి:-

'అఖిలాంధ్రరాష్ట్రి నిర్మాణమే లక్ష్యము'

చికాకోల్ సభయందు ఉపన్యాసము లు

చికాకోల్, జనవరి 17: ప్రత్యేక అఖిల ఆంధ్రరాష్ట్రి నిర్మాణ విషయంలో రాయలసీమ మహాసభాందోళనను ఖండించేటందుకు మొన్న నిచ్చట ఒక బహిరంగసభ జరిగెను. సభకు పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ పుష్పాల కామేశ్వరరావుగారు అధ్యక్షత వహించిరి.

శ్రీ గరిమెళ్ల వెంకటరమణమూర్తిగారు, ఆంధ్రరాష్ట్రి నిర్మాణం విషయంలో నేమి, ఆంధ్రుల సార్వజనిక హక్కుల విషయంలో నేమి రాష్ట్రీయులు, రాష్ట్రి కాంగ్రెసు నాయకులు చూపిస్తున్న ఉదాసీనతను వ్యక్తపరచిరి.

ఆంధ్రమహాసభ కార్యదర్శి ఉపన్యసించుచు రాయలసీమ మహాసభ యను పేరుతో కొద్దిమంది స్వార్థాపేక్షతో ఒక సంస్థను నెలకొల్పిరని, ప్రజలకు యెవరికి వారియందు, వారి కృషియందు, సానుభూతి, సహకారములు లేవని, యిటు ఒరిస్సాలోని 10 లక్షలు ఆంధ్రులు, అటు హైదరాబాదులోని 80 లక్షలు ఆంధ్రులు అటు దక్షిణాదిని 10 లక్షలు ఆంధ్రులను కలుపుకొని అఖిలాంధ్రరాష్ట్రి నిర్మాణమే మన సోదరత్వాన్ని మన పారిశ్రామికాభివృద్ధిని, వ్యవసాయ సంపదభివృద్ధికి, స్వయంపోషకత్వానికి దారి తీయగలదని ఉద్ఘాటించిరి.

శ్రీ కప్పగంతుల సుబ్బారావుగారిట్లు పన్యసించిరి: ప్రజలు, కాంగ్రెస్ నిలిపిన గడ్డిపోచకే ఓటు చేసినందుకు, నేడు మనయం. యల్. ఎ. యం. యల్. సి. మంత్రుల వ్యవహారాలు గాంధిజీ దృష్టిలోనికి పోయినందుకు తలవంచుకొని ఆంధ్రులుండరు. ఆంధ్రరాష్ట్రం యేర్పడకుండా చేయడానికి యెందరు నాయకులు యెన్ని నాటకాలాడుచుండిరి. ఐతే మనం కోరే ఆంధ్రరాష్ట్రానికి సరిహద్దులు మనం వేరే కోరనక్కరలేదు. నాడు బిజయనగరం సామ్రాజ్యంలోని ఆంధ్రప్రదేశమంతా నుండు ఏర్పడే ఆంధ్రరాష్ట్రంలో చేరితీరవలెను. నిజాం ఆంధ్రులు ఒరిస్సా ఆంధ్రులు, దక్షిణాది ఆంధ్రులు బస్తరు ఆంధ్రులు ఆంధ్రప్రాంతాన్ని ఎలా వొదులుకోగలము? (స్వ. వి)

గుంటూరుజిల్లా ప్రాథమిక ఉపాధ్యాయద్వితీయమహాసభ

తెనాలి, జనవరి 23: గుంటూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ ద్వితీయమహాసభ శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను ఫిబ్రవరి 7,8 తేదీలలో తెనాలి, శ్రీ వెంకటేశ్వరసినిమాహాలులో జరుగునని, శ్రీగుర్జిగాల బలరామకృష్ణయ్యగారు ప్రారంభోపన్యాసం చదవనీ ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ ఉప్పల లక్ష్మీనారాయణగారు వ్రాయుచుండిరి.

ఈ దేశం ఇండియన్ యూనియను అనబడుచున్నది. కాని కొద్ది నెలలముందు జరుగుచున్న పనులుచూస్తే యూనియన్ అన్న మాట తగియుండలేదని తోస్తున్నది. వికమత్యంయిప్పటికి లేదు. యింకనూ సాధించవలసియున్నది రాజకీయ, మత, సాంఘిక భాషాభేదాలు పెరుగుచున్నవే గాని తగ్గలేదు ఇండియాలో గల గొప్ప నష్టమిదే. బాలభటులలో అట్లుగాక అన్ని కులాలు మతాలవారు కలసిమెలసియుండుట మెచ్చదగియున్నది. పిన్న వయస్కులగు మీరు మీ పెద్దలను మాయాడు వారి ననుసరింపకండి. మాలోపాలు మీరు తొలగించుకొని మీదేశాభివృద్ధికొరకు ఐకమత్యంతో పాటుపడవలెను.

డా॥ ఆల మదల్యారు గారు, త్వరలో వివిధ బాలభట సంఘాలు ఒకటి కాగలవని చెప్పిరి. హిందూస్థాన్ బాలభట సంఘం తరపున రత్నసభాపతి మదల్యారుగారు అభినందనములు తెలిపిరి.

శ్రీ హెజ్ మాడిగారు

మదరాసు, జనవరి 25: చన్నరాష్ట్రిలో వర్షలేమిచే పంటలు తగ్గినందున, ఆహారధాన్యాలు ఎక్కువసం పమని కేంద్రప్రభుత్వాన్ని కోరుటకు, సివిలు సప్లయిసంఘమివనకు వి. ఎస్. హెజ్మాడిగారు నేడు విమానంపై ఢిల్లీ పోవుచున్నారు.

విన్నపాలు

మదరాసు, జనవరి 25: సి. మల్లికార్జునరావుగారు, గుంటూరు, కృష్ణ, గోదావరి వ్యవసాయ ఋణ నివారణ సంఘాల అధ్యక్షులు న్యాయశాఖ వ్యవసాయశాఖ మంత్రులుపదకు 23 వ తేదీన రాయబారం, వెల్లి వ్యవసాయ ఋణబాధా నివారణచట్టమునందు కొన్ని సవరణలు సూచించిరి.

గుంటూరు జిల్లాలోని తాలూకా పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల సంయుక్త సమావేశము యీనెల 31 వ తేదీన తెనాలిజిల్లా కాంగ్రెస్ కార్యాలయములో జరుగును.

ఒరిస్సా గవర్నరుగారి గంజాంజిల్లా పర్యటన

బరంపురం, జనవరి 22: ఒరిస్సా గవర్నరు డాక్టర్ కట్జుగారు గంజాంజిల్లా పర్యటన మొన్నటినుండి ప్రారంభించిరి. గంజాంజిల్లాబోర్డువారు ఒకస్వాగతపత్రం సమర్పించిరి. స్థానిక ఖల్లికోటకాలేజీ, ఛత్రపురం హైస్కూలు, స్థానిక జేలు అనాథశరణాలయం, సెంట్రల్ జైలులు, ఆసుపత్రి వారు సందర్శించిరి. నిన్నసాయంకాలం ఛత్రపురంలో పత్రికాప్రతినిధులను కలసికొనిరి. భారతదేశంలో ప్రభుత్వభాషగా సంస్కృతమే ఉండవలెనని వారభిప్రాయపడిరి. ఉద్యోగస్థులలో యింకా పూర్వపద్ధతులు పోవడానికి కొంతకాలము పట్టుననిరి. కాంగ్రెससేవచేసి బాధలుపడినవారికి ప్రభుత్వంలో ఉద్యోగాలివ్వాలని అభిప్రాయపడుతూ, పరిపాలనా పద్ధతిలో ఆరితేరినవారిని వెంటనే తీసివేయడం కష్టమని వారిస్థానే ఎవరైన సమర్థులయినవాళ్లున్నప్పుడు అట్లు వారిని తీసివేయడానికి వీలుపుండదని చెప్పిరి. దేశంలో ఆహారోత్పత్తి అధికం కావడానికి సహకార పద్ధతులు అభివృద్ధి చెందేటట్టు చేయాలనిరి. (స్వ. వి.)

23 వ తేదీ ఉదయం ఒరిస్సా గవర్నరుగారికి బరంపురం పౌరుల తరఫున, సంస్థల తరఫున సన్మానపత్రాలు సమర్పింపబడెను. ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభలో గవర్నరుగారు రహస్యసిస్తూ, రాష్ట్రిభాషగా ఉండడానికి తగినది సంస్కృతమేనని, హిందీ వంటి "బజారు" భాష రాజభాషగా ఉండడానికి తగదని, దేశభాషలన్నిటికి మూలం సంస్కృతం కాబట్టి, దాని మీదనున్న అభిమానం, గౌరవం, ఒక్క ఉత్తర హిందూస్థానంలో మాట్లాడే భాష అయిన హిందీకిగాని హిందూస్థానీకిగాని తీదని చెప్పిరి.

ఒరిస్సా సర్కారుటు కోర్టు ఒకటి బరంపురంలో పెట్టమని ఇచ్చటి న్యాయవాదుల కోర్కె సబబుగా లేదని, న్యాయస్థానములేవి ఒక్కటే కేంద్రస్థానంలో, స్థానిక అభిమానాలకు, పక్షపాతాలకు దూరంగా, ఒక దేవస్థానానికి ఉండే గౌరవంతో ఉండాలని చెప్పిరి.

గవర్నరుగారి ఉదయమే పశుప్రదర్శనశాలను తెరచిరి.

నిన్నసాయంకాలం స్థానిక న్యాయవాదుల సంఘంవారు గవర్నరుగారికి విందిచ్చి, ఒక సన్మానపత్రాన్ని సమర్పించారు.

ఒరిస్సా ఎస్టేటు ఉద్యోగుల మహాసభ

బరంపురం, జనవరి 20: ఒరిస్సా సంస్థాన ఉద్యోగుల మహాసభ శ్రీ పి. వామనమూర్తిగారి అధ్యక్షతను మొన్న యిక్కడ జరిగెను. శ్రీ కృపానిధి పండాగారు ప్రారంభించిరి. మహాసభకు ఒరిస్సాలోని 30 ఎస్టేటులనుండి 200 మంది ప్రతినిధులు హాజరైరి. అధ్యక్షులు ప్రసంగించుచు ఒరిస్సా సంస్థాన ఉద్యోగుల విషయమై ప్రభుత్వము అవలంబించుచున్న విధానమును అభినందించిరి. అటువంటి విధానమునే ఎస్టేటు ఉద్యోగులపట్లకూడ అవలంబించవలసిందని ప్రభుత్వమును కోరిరి. అధ్యక్షులు చెన్నరాష్ట్రి ప్రభుత్వమువారు అమలుజరుపనున్న జమీందారీ రద్దు బిల్లులోని 18 వ సెక్షనును విమర్శించుచు, ఎస్టేటు ఉద్యోగుల విషయమై ఒరిస్సా ప్రభుత్వమును అనుసరించవలసిందని చెన్నరాష్ట్రి ప్రభుత్వమును కోరిరి. ఎస్టేటు ఉద్యోగులను రక్షించవలసిన బాధ్యత ప్రజాప్రభుత్వముపై ఉన్నదని మూర్తిగారు చెప్పిరి. ఎస్టేటు ఉద్యోగుల హక్కులను ప్రజాప్రభుత్వము రక్షించునని పండాగారు చెప్పిరి. ఎస్టేటు ఉద్యోగులకందరకు ప్రభుత్వములో ఉద్యోగము లీయవలసిందని ప్రభుత్వమును కోరుచూ తీర్మానించిరి. శ్రీ సి. వామనమూర్తిగారు అధ్యక్షులుగాను, శ్రీ కె. రామజోగిగారు కార్యదర్శిగాను ఎన్నికైరి.

వారణాసిఫిర్కా ఆంధ్రా కాంగ్రెస్ సంఘ సమావేశము

వారణాసి, జనవరి 16: ఈ ఫిర్కా-ఆంధ్రా కాంగ్రెస్ సంఘ సమావేశము మొన్న జరిగెను. ఒరిస్సాలోని ఆంధ్ర ప్రాంతములను తెలుగుజిల్లాలతోకలిపి వెంటనే ఆంధ్రరాష్ట్రము ఏర్పాటుచేయవలసిందని ప్రభుత్వమును కోరుచూ తీర్మానించిరి. ఇటువంటి తీర్మానములే ఫిర్కాలోని ప్రతిగ్రామమునుండి నెహ్రూగారికి, డా॥ అంబేద్కర్‌గారికి తంతిద్వారా పంపబడినవి.

పుంగనూరులో ప్లేగు

మదనపల్లి, జనవరి 22: పుంగనూరు పట్టణంలో 15 దినములకిందటప్లేగు ప్రారంభమై రోజురోజునకువ్యాప్తిచెందుచున్నది. ఆరోగ్య శాఖవారు వ్యాధి నివారణకు తీవ్ర కృషిచేయుచుండిరి. తానివ్యాధివుధృతము మాత్రముతగ్గలేదు. (స్వ. వి.)

తెనాలి తాలూకా పేమూరు ఫిర్కా-రజకమహాజనసభ ఫిబ్రవరి 1 వతేదీన కూచిపూడిలో జరుగును. శ్రీకనుమూరి సాంబయ్యగారు అధ్యక్షతవహించెదరు.

మార్కాపురం పలకల పరిశ్రమ

రాయలసీమ డెవలప్‌మెంటుకమిషనర్ శ్రీ పి. వి. సుబ్బారావుగారి పరిశీలన

మార్కాపురం, జనవరి 17: రాయలసీమ డెవలప్‌మెంటు కమిషనర్ శ్రీ పి. వి. సుబ్బారావుగారు గతరాత్రి యిక్కడకు వచ్చిరి. శ్రీ సుబ్బారావుగారు నేటి ఉదయం స్థానికకాంగ్రెసు ప్రముఖులు పాలుట్ల విశ్వనాథరావు, వారణాశి కృష్ణమూర్తిగార్లతో యీ పట్టణములోను, ఈ తాలూకాలోను చేయవలసిన అభివృద్ధిపనులను గురించి చర్చించిరి. ఈ పట్టణములో యంత్రసహాయముతో పలకలు తయారు చేయు శ్రీ ఇండో మిషన్ స్లేట్‌పర్కస్, శ్రీ బి. ఎస్. సిపాని అండ్ కో వారి కర్మాగారములకు వెళ్లి అక్కడ తయారగు పలకలను పరిశీలించిరి. పలకలు తయారు చేయుటకు కావలసిన కర్ర తెల్లపాలికి, ఎర్రపాలికి మొదలగునవి తగినంత దొరకుట లేదని కంపెనీలవారు సుబ్బారావుగారికి తెలియజేసిరి. ఈ పరిశ్రమకు కావలసిన కర్రను మలబారునుండి తెప్పించుకొనుచుంటిమనికూడ కంపెనీలవారు చెప్పిరి. ఈ పరిశ్రమకు తగు వసతులను కల్పించుటకు ఏర్పాట్లు చేసెదమని సుబ్బారావుగారు చెప్పిరి. తర్వాత సుబ్బారావుగారు పెద్దయూబవరం పలకల గనులను దర్శించిరి.

ఎండ్లూరి అచ్చమ్మ హత్య

నిడుబ్రోలు, జనవరి, 20: ఈమధ్యఇచ్చటజరిగిన ఎండ్లూరి అచ్చమ్మ హత్య సందర్భమున పొన్నూరుపోలీసువారు అనుమానముమీద నలుగురిని అరెస్టుచేసి పొన్నూరు సబ్‌జైలులో రిమాండునందుంచిరి.

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 26:

వేరుసెనగ : (581 పౌ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) మెషిన్ (సేల్స్‌టాక్సు తోసహా) రు. 144-8-0. 145-0-0 (టేల్‌కోల్)

వేరుసెనగనూనె : ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతోసహా) రు. 300-0-0

ఆముదం బజారుడెలివరి ఎక్సుపెల్లర్ పక్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది రు. 365-0-0

టెంకాయనూనె (89 పౌను గల డబ్బా) రు. 26-0-9

బంగారు-వెండి సీటి మధ్యాహ్నం 1 గంటకు వసరను 1-కి ఎడ్వర్డు బొమ్మ సేల్స్‌టాక్సుతో సహా వెల 69-4-0 పెట్లా బంగారు తులం 107-2-0 మూసబంగారు 106-0-0. నీళ్ళవెండి తులం 100-కి (రాడీ) 172-0-0 తులం వెండి 1-కి 1-12-0.

పంచదార

2 అందరు "ప్యారి" రూ. 105-8-9

మార్గో

వేపనూనెతో తయారుచేయబడునది మార్గో సబ్బు యొక్కటే. చర్మమునకు వేపనూనె శ్రేష్ఠమైన దని చర్మ నిపుణుల యుద్దేశ్యము.

ప్రతిరోజు మార్గో సబ్బు వాడి మీఅందమును నిలబెట్టుకొనుడు.

ఇది యొక్కటే నిజమైన వేపనూనె సబ్బు

CALCUTTA CHEMICAL

J.H.C. 3

టూసాకో

పెక్టొరల్ సిరప్

దగ్గు, జలుబు, రొమ్ముపడిశములకు

ట్రావెంకూర్ షుగర్స్ & కెమికల్స్ లిమిటెడ్. తిరువనంతపురం.

సర్క్యులేటింగ్ ఏజంట్లు: ప్యారీ & కంపెనీ, లిమిటెడ్.

శ్రేష్ఠతమమగు సేవ

మోబిల్‌గ్యాస్, మోబిల్ ఆయిల్, మోబిలూబ్, మరియు మోబిల్‌గ్రీజ్ అను బ్రాండ్‌పేర్లు స్టాండర్డు వాక్యూమ్ ఆయిల్ కంపెనీవారి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పెట్రోలియం సరకులను మాత్రమే సూచించును.

స్టాండర్డ్ - వాక్యూమ్ ఆయిల్ కంపెనీ

(కంపెనీ మెంబర్ లయబిలిటీ మితపరచబడినది)

బొంబాయి - కలకత్తా - కొలంబో - కరాచీ - మదరాసు - రంగూన్.